

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ
08 పేజీలు | శుక్రవారం 10 నవంబర్ 2023 | www.navatelangana.com

నేడే చివరి రోజు

- నేటితో ముగియనున్న నామినేషన్లు
- అదనపు సెట్‌గా నామినేషన్లు వేయనున్న అభ్యర్థులు

నవతెలంగాణ-మిర్యాలగూడ

అసెంబ్లీ ఎన్నికల నామినేషన్ల చివరి గడువు నేటితో ముగియనుంది. ఈనెల 3న ప్రారంభమైన నామినేషన్ల ప్రక్రియ ఈనెల 10తో ముగుస్తుంది. ఇప్పటికే ఉమ్మడి నల్గొండ జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లోనూ ప్రధాన పార్టీ అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారు. ప్రధానంగా గురువారం ఏకాదశి కావడంతో ప్రధాన పార్టీల అభ్యర్థులు ప్రధాన నాయకులు నామినేషన్లు వేశారు దీంతో రిటర్నింగ్ కార్యాలయాలు పోటీ చేసే అభ్యర్థులతో కిటకిట లాడాయి. నేడు శుక్రవారం నామినేషన్ల ప్రక్రియ ముగియనుండడంతో ఆయా పార్టీల అభ్యర్థులు అదనపు సేట్లుగా మరోమారు నామినేషన్లు వేయనున్నారు. నల్గొండ, మిర్యాలగూడ, హుజూర్‌నగర్, కోదాడ, సూర్యాపేట, భువనగిరి, మునుగోడు, దేవరకొండ, నాగార్జునసాగర్, తుంగతుర్తి, ఆలేరు, నియోజకవర్గం బీఆర్ఎస్, కాంగ్రెస్ , సీపీఐ(ఎం), బీజేపీ అభ్యర్థులు పెద్ద ఎత్తున జన సమీకరణతో ర్యాలీలు నిర్వహించి నామినేషన్లు దాఖలు చేశారు. గురువారం ఆయా నియోజకవర్గ



కేంద్రాల్లో జనాలతో కిక్కిరిసి పోయాయి. కొన్ని నియోజకవర్గాలలో శుక్రవారం ప్రధాన పార్టీల అభ్యర్థులు పెద్ద ఎత్తున ర్యాలీలు నిర్వహించేందుకు సిద్ధమవుతున్నారు. కాగా శనివారం ఆదివారం సెలవు కావడంతో 13వ తేదీన స్క్రూటినీ నిర్వహించనున్నారు. ఈనెల 15న నామినేషన్ల ఉపసంహరణ గడువుంది. ఆరోజు మధ్యాహ్నం 3 గంటల తర్వాత పోటీలో నిలిచే అభ్యర్థుల జాబితాను రిటర్నింగ్ అధికారులు ప్రకటించనున్నారు.

డబ్బులు ఇచ్చి జన సమీకరణ

నామినేషన్లు వేసేందుకు ప్రధాన పార్టీ అయినా

మిగతా 7లో...

168 నామినేషన్లు దాఖలు

- నల్లగొండలో 87 నామినేషన్లు సూర్యాపేట జిల్లాలో 64 యాదాద్రిభువనగిరిలో 17 నామినేషన్లు దాఖలు
- సమయం దగ్గర పడటంతో పరుగులు పెట్టిన రాజగోపాల్ రెడ్డి

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్/సూర్యాపేట/భువనగిరి

నామినేషన్లకు నేడు చివరి రోజు కావడంతో గురువారం భారీగా నామినేషన్లు దాఖలు అయ్యాయి.నల్లగొండ జిల్లా వ్యాప్తంగా ఆరు నియోజకవర్గాలకు సంబంధించి మొత్తం 87 నామినేషన్లు దాఖలు అయ్యాయి. ఆలస్యంగా ఆర్వో కార్యాలయానికి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సమయం మించి పోవడంతో కార్యాలయానికి పరుగులు పెట్టారు. నల్లగొండ నియోజకవర్గానికి సంబంధించి బిఆర్ఎస్ పార్టీ నుండి కంచర్ల భూపాల్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నుండి నూనె కోటి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, సీపీఐ(ఎం) నుండి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి, బీఎస్పీ నుండి

మిగతా 7లో...

ఎన్నికల విధులు బాధ్యతగా నిర్వర్తించాలి

- ఆర్ఓ కార్యాలయాన్ని సందర్శించిన జిల్లా ఎన్నికల అధికారి ఆర్‌వి.కర్ణన్
- నేటి వరకు 42.86 కోట్ల నగదు తో పాటు ఇతర వస్తువుల స్వాధీనం
- ఎలక్ట్రానిక్ సీజర్ మేనేజ్ మెంట్ సిస్టం ద్వారా వివరాల నమోదు

నవతెలంగాణ- చండూరు /నల్లగొండకలెక్టరేట్

ఎన్నికల విధులు బాధ్యతగా నిర్వర్తించాలని, ఓపీఓలకు విధులపై అవగాహన కలిగి ఉండాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఆర్‌వి.కర్ణన్ అన్నారు. గురువారం చండూర్ తహసీల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మునుగోడు నియోజకవర్గ అర్‌ఓకార్యాలయాన్ని సందర్శించారు. నామినేషన్‌ల ప్రక్రియ ఏర్పాట్లు పరిశీలించి అధికారు లకు సూచనలు చేశారు.అనంతరం మరియానికేతన్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ లో ఓపీఓలకు ఏర్పాటు చేసిన శిక్షణా కార్యక్రమాన్ని పరిశీలించారు. శిక్షణ పొందుతున్న ఓపీఓలను వారి విధులపై ప్రశ్నలు అడిగి కలెక్టర్ తెలుసుకున్నారు. పోలింగ్ రోజున మొదటి పోలింగ్ అధికారి ఓటర్ పోలింగ్ కేంద్రం కు ఓటు వేసేందుకు వచ్చిన తర్వాత ఓటర్ ను గుర్తింపునకు ఎపిక్ కార్డ్, ఎన్నికల సంఘం అనుమతించిన 12 గుర్తింపు కార్డ్ లు చెక్ చేసి ఓటర్ జాబితా లో

మిగతా 7లో...





ప్రజాసమస్యల పోరాటసారథులు కమ్యూనిస్టులే

- సీపీఐ(ఎం) అభ్యర్థులను ఓట్లు వేసి గెలిపించండి
- ప్రజల ఆదరణ మాకు ఆయుధాలు
- ఆ పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు

8లో...

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ
శుక్రవారం నవంబర్ 10, 2023 www.navatelangana.com

డిసెంబర్ 4న చలో ఢిల్లీ



నవతెలంగాణ-పెద్దవూర

దళితుల రాజ్యాంగ హక్కుల పరిరక్షణ కోసం ప్రజాసంఘాల ఆధ్వర్యంలో డిసెంబర్ 4న నిర్వహించనున్న దళిత సమ్మిట్ ఛలో ఢిల్లీ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు కొండేటి శ్రీను, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కందుకూరి కోటేష్‌లు కోరారు. ఈ సందర్భంగా ఛలో ఢిల్లీ కరపత్రంను గురువారం పెద్దవూరలో ఆవిష్కరించి మాట్లాడారు. కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చిన దగ్గర నుండి రాజ్యాంగ హక్కులపై దాడి తీవ్రతరం అయిందని, దళిత, గిరిజన, మైనార్టీలపై, మహిళలపై దాడులు, హత్యలు, అత్యాచారాలు విపరీతంగా పెరిగాయని వారన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు లికిత్తి లింగారెడ్డి, కోమాండ్ల గుర్వయ్య, నల్లబోతు సోమయ్య కోదండ చరణ్ రాజు, మలికంటి చంద్రశేఖర్, కుంచం శేఖర్ పాల్గొన్నారు.

దళిత బంధు బీఆర్ఎస్ బంధుగా మారింది

- ఏఐసీసీ స్పోక్స్ పర్సన్ గౌతమ్ సేథ్
- కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మ దగ్ధం



నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

సీఎం కేసీఆర్ మోసపూరిత హామీలతో ప్రజలను, దళిత బంధు పేరుతో దళితులను మోసం చేస్తున్నాడని, దళితబంధు బీఆర్ఎస్ కార్యకర్తలకే కేటాయించే బీఆర్ఎస్ బంధుగా మారిందంటూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం ఎన్జీ కళాశాల ఎదుట సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మను దహనం చేశారు. అక్కడే ఉన్న పోలీసులు అడ్డుకునే యత్నం చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఏఐసిసి స్పోక్స్ పర్సన్, భువనగిరి,నల్లగొండ పార్లమెంట్ మీడియా కో-ఆర్డినేటర్ గౌతమ్ సేథ్ మాట్లాడుతూ తెలంగాణలో దళిత బంధు పథకం బిఆర్ఎస్ బంధు మారిందని ఆరోపించారు. సంక్షేమ పథకాలను బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకే అందుతున్నాయని అన్నారు. నల్లగొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్మల మోహన్ రెడ్డి, జెడ్పిటిసి వంగూరి లక్ష్మయ్యలు మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా సీఎం కేసీఆర్ అన్ని విధాలుగా దళితులను మోసం చేస్తున్నాడని విమర్శించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు మందడి శ్రీనివాసరెడ్డి, నంద్యాల వీర బ్రహ్మానందరెడ్డి, పాండు, జూలకంటి సైదిరెడ్డి, గాలి నాగరాజు, మామిడి కార్తీక్, రాకేష్, శేఖర్ రెడ్డి, పాదం అనిల్, శేఖర్, జహంగీర్ బాబా సిద్దు, నందిని, శ్రీకాంత్, సాయిరాం తదితరులు పాల్గొన్నారు.

వీరేశం గెలుపును ఎవరూ ఆపలేరు

- మునుగోడు కాంగ్రెస్ అభ్యర్థి రాజగోపాల్‌రెడ్డి



నవతెలంగాణ-నకిరేకల్

మునుగోడు ఉప ఎన్నికల్లో ప్రత్యక్షంగా పరోక్షంగా తన ఓటమికి కారణమైన వంద మందికి రిటర్న్ గిఫ్ట్ ఇచ్చేందుకే కాంగ్రెస్ పార్టీలోకి వచ్చానని భువనగిరి మాజీ ఎంపీ, మునుగోడు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం నకిరేకల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి వేముల వీరేశం నామినేషన్ కార్యక్రమానికి హాజరై మాట్లాడారు. నకిరేకల్‌లో వేముల వీరేశం గెలుపును ఎవరు ఆపలేరన్నారు. ఈ కార్యక్రమంలో శాసనమండలి మాజీ డిప్యూటీ చైర్మన్ నేతి విద్యాసాగర్, ఎమ్మెల్యే అభ్యర్థి వేముల వీరేశం, రాష్ట్ర నాయకులు దుబ్బాక నరసింహారెడ్డి, దైద రవీందర్, ఎంపీపీ బజపల్లి శ్రీదేవి గంగాధర్ రావు, కేతపల్లి పిఏసిఎస్ చైర్మన్ బోళ్ల వెంకటరెడ్డి, మాజీ చైర్మన్ గార్లపాటి రవీందర్ రెడ్డి, టీపీసీసీ అధికార ప్రతినిధి నకిరేకంటి ఏసు పాదం, గాజుల సుకన్య కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) అభ్యర్థులను గెలిపించండి

- ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు నల్ల వెంకటయ్య



నవతెలంగాణ-దేవరకొండ

పేద ప్రజల సమస్యలపై నిరంతరం పోరాడే సీపీఐ(ఎం) అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు నల్ల వెంకటయ్య ప్రజలకు పిలుపునిచ్చారు. గురువారం స్థానిక సీపీఐ(ఎం) కార్యాలయంలో బిజిలి లింగయ్య అధ్యక్షతన జరిగిన మండల సమావేశంలో ఆయన మాట్లాడారు. దళిత, గిరిజన, వ్యవసాయ కార్మిక, రైతాంగ, ప్రజా సమస్యలపై నిరంతరం అలుపెరుగని పోరాటాలు చేస్తున్న సీపీఐ(ఎం) అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. మతం ముసుగులో రాజకీయాలు చేయడానికి బిజెపి వస్తుందని, డబ్బు, మధ్యాన్ని నమ్ముకొని బి ఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు పోటీ చేస్తున్నాయన్నారు. వారికి తగిన గుణపాఠం చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల సభ్యులు రహీం భాయ్, పర్వత రెడ్డి, నల్ల శ్రీనివాసు, బుడిగ వెంకటేశం, అంజయ్య, యాదగిరి పాల్గొన్నారు.



బీఆర్ఎస్‌లో చేరికలు

నవతెలంగాణ-దేవరకొండ

దేవరకొండ నియోజకవర్గంలో కాంగ్రెస్‌కు చెందిన వందలాది కుటుంబాలు బీఆర్ఎస్‌లో చేరుతున్నట్లు ఆ పార్టీ అభ్యర్థి రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. గురువారం రవీంద్ర కుమార్ నివాసంలో డిండి మండలం కేంద్రానికి చెందిన 250 కుటుంబాలు, సింగరాజు పల్లి గ్రామానికి చెందిన 125 కుటుంబాలు, బొగ్గులతోన గ్రామానికి చెందిన మరో 125 కుటుంబాలు రవీంద్ర కుమార్ సమక్షంలో పార్టీలో చేరినట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కేతావత్ బిల్యా నాయక్,వాడిత్య రమేష్,నేనావత్ కిషన్ నాయక్,రమావత్ జగన్ లాల్ నాయక్,ఎంపీపీ మాధవరం సునీతజనార్ధన్ రావు,మండల అధ్యక్షుడు రాజినేని వెంకటేశ్వర్ రావు, పిఏసిఎస్ చైర్మన్ నాగార్జున్ రెడ్డి, మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ పేర్వాల జంగా రెడ్డి, భగవాంత్ రావు, రాఘవ చారి, గెలమోని శ్రీను ఉన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాల పరిశీలన

నవతెలంగాణ-చిట్యాలటౌన్

చిట్యాల పట్టణంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను గురువారం జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి వి వెంకటేశ్వర్లు సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటివరకు జిల్లాలో 16,126 మంది రైతుల నుండి 1,52,127 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసినట్లు తెలిపారు. కొనుగోలు కేంద్రం నిర్వాహకులు రైతుల నుండి కొనుగోలు చేసిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు ట్యాబ్ ద్వారా వివరాలను పొందుపరచాలని ఆదేశించారు. రైతులకు త్వరితగతిన డబ్బులు బ్యాంక్ ఖాతాలో పడేవిధంగా కృషి చేయాలని అన్నారు.

విద్యుద్ఘాతంతో వ్యక్తి మృతి

నవతెలంగాణ-కేతపల్లి

విద్యుత్ ప్రమాదంతో వ్యక్తి మృతి చెందిన సంఘటన కేతేపల్లి మండలంలోని చీకటి గూడెం క గ్రామ శివారులో గురువారం చోటుచేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. కేతపల్లి మండలంలోని చీకటి గూడెం గ్రామానికి చెందిన చీకటి గూడెం గ్రామ శివారులో వడ్డే వంశీ , వయస్సు 23 సంవత్సరాలు అను అతను తన పొలం పక్కన ఉన్న ఎలక్ట్రిక్ పోల్ ఎక్కి తెగిపోయిన తన మోటార్ యొక్క వైరుకు కరెంట్ కనెక్షన్ ఇస్తుండగా ప్రమాదవశాత్తు కరెంట్ షాక్ తగిలి పోల్ నుంచి కింద పడగా అక్కడికక్కడే చనిపోయినాడు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నకిరేకల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి, తండ్రి వడ్డే శ్రీను ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని కేతపల్లి ఎస్సై శ్రీకాంత్ చెప్పారు.

'చిన్న వెంకులును గెలిపించండి'



నవతెలంగాణ-చిట్యాల

ప్రజా హక్కుల కోసం పని చేసే నకిరేకల్ నియోజకవర్గ సీపీఐ(ఎం) అభ్యర్థి బొజ్జ చిన్న వెంకులును గెలిపించాలని సీపీఐ(ఎం) నాయకులు కోరారు. గురువారం వెలిమినేడులో ఆ పార్టీ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించి మాట్లాడారు. ఆ పార్టీ సీనియర్ నాయకులు బొంతల చంద్రారెడ్డి మాట్లాడుతూ ప్రధాన పార్టీ లో అభ్యర్థులు జెండాలను, కండువాలనే మార్చారని అన్నారు. అవినీతికర, అవకాశవాద రాజకీయాలకు పాల్పడే నాయకులకు ఈ ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్య, మల్లం మహేష్, రూరల్ మండల కార్యదర్శి అరూరి శ్రీను, గ్రామ శాఖ కార్యదర్శి వంది నరేష్, వివిధ ప్రజా సంఘాల నాయకులు దేశబోయిన నర్సింహ, లింగస్వామి, అరూరి శంభయ్య, రాంరెడ్డి, పాల్గొన్నారు.

లక్ష్మారెడ్డి నామినేషన్ దాఖలు



నవతెలంగాణ-మిర్యాలగూడ

జరుగనున్న శాసనసభ ఎన్నికల్లో మిర్యాలగూడ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా మున్సిపల్ కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ బత్తుల లక్ష్మారెడ్డి (బీఎల్ఆర్) నామినేషన్ వేశారు. మండలంలోని తుంగపహాడ్ గ్రామం నుంచి వేలాదిమంది తో ప్రారంభమైన ర్యాలీ సామ్య తండా, శ్రీనివాస్ నగర్, వెంకటాద్రిపాలెం, దుర్గానగర్, ఎఫ్. సి. ఐ. ప్రకాష్ నగర్ హనుమాన్ పేట మీదుగా ర్యాలీ నిర్వహించారు. నామినేషన్ పత్రాలను మిర్యాలగూడ రిటర్నింగ్ అధికారి ఆర్డీఓ బి. చెన్నయ్య కు సమర్పించారు. అదేవిధంగా బత్తుల లక్ష్మారెడ్డి సతీమణి బత్తుల మాధవి కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థినిగా నామినేషన్ పత్రాన్ని రిటర్నింగ్ అధికారి చెన్నయ్య కు సమర్పించారు.

వేముల వీరేశం నామినేషన్‌కు భారీ ర్యాలీ



నవతెలంగాణ-చిట్యాలటౌన్

నకిరేకల్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వేముల వీరేశం గురువారం నామినేషన్ వేస్తున్న సందర్భంగా చిట్యాల పట్టణ కేంద్రం నుండి కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున బయలుదేరి వెళ్లారు. నకిరేకల్‌కు బయలుదేరి వెళ్లిన వారిలో మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు పోకల దేవదాసు, గుడిపాటి లక్ష్మీనరసింహ, జడల చిన్న మల్లయ్య, రెముడాల లింగస్వామి, జంపాల వెంకన్న, బోడ స్వామి ఉన్నారు.

'ఒక్కసారి అవకాశం ఇవ్వండి'

నవతెలంగాణ-చండూరు

మునుగుడు ఎమ్మెల్యేగా ఒకసారి అవకాశం ఇవ్వాలని తెలంగాణ రాజ్యసమితి ఎమ్మెల్యే అభ్యర్థి జింకల కృష్ణ ముదిరాజ్ మునుగోడు ప్రజలను కోరారు. గురువారం స్థానిక ఆర్ఓ కార్యాలయంలో తన నామినేషన్‌ను ఎన్నికల రిటర్నింగ్ అధికారి, మునుగోడు ఆర్.ఓ దామోదర్‌రావుకు అందజేశారు. అనంతరం విలేకరులతో మాట్లాడారు. మునుగోడు ప్రజలు ఒకసారి ఆలోచించి తనను అసెంబ్లీకి పంపాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాముల అశోక్ ముదిరాజ్, కుక్కల కృష్ణయ్య, శ్రీరామ్ శ్రీనివాస్, కనుక పోయిన కృష్ణ ముదిరాజ్, వాకట్ పాండు పాల్గొన్నారు.

ఆఖరి నిమిషంలో రాజగోపాల్‌రెడ్డి పరుగులు

నవతెలంగాణ-చండూరు

భారీ గేట్లు మూసివేసే సమయంలో ఆఖరి నిమిషంలో సరిగా 2:59 గంటలకు కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి ఆర్ఓ. కార్యాలయానికి పరుగులు తీశారు. సరిగా మూడు గంటలకు పోలీసులు గేట్లు మూసివేశారు. తన నామినేషన్ పత్రాన్ని తన అనుచరులతో మునుగోడు ఎన్నికల అధికారి దామోదర్ రావుకు అందజేశారు.

బాలల చట్టాలపై అవగాహన

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

న్యాయ సేవల దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం లీగల్ సర్వీసెస్ అథారిటీ ఆధ్వర్యంలో నల్లగొండలోని బీసీ సంక్షేమ హాస్టల్‌లో న్యాయ అవగాహన శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి బి. దీప్తి మాట్లాడుతూ వివిధ బాలల చట్టాలు, లీగల్ సర్వీసెస్ అథారిటీ విధులు, అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం తీసుకువచ్చిన పథకాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం లో బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎన్.రఘుపతి, చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ ఎన్. భీమార్జున్ రెడ్డి, భరోసా సెంటర్ ఎస్సై అంజలి, వై.సుజాత రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సూర్యాపేట
శుక్రవారం | నవంబర్10, 2023 | www.navatelangana.com

మట్టిపల్లి సైదులును గెలిపించాలి



నవతెలంగాణ-మునగాల

కోదాడ నియోజకవర్గం నుంచి అసెంబ్లీకి ఎన్నికల బరిలో నిలిచిన సీపీఐ(ఎం) అభ్యర్థి మట్టిపెల్లి సైదులును గెలిపించాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మేదరమెట్ల వెంకటేశ్వర్‌రావు కోరారు.గురువారం కొక్కిరేణి గ్రామంలో పార్టీ గ్రామ శాఖ సమావేశం నిడిగొండ శంభయ్య అధ్యక్షతన నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి మట్టిపల్లి సైదులు అని చెప్పారు.ప్రస్తుతం సైదులు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శిగా పని చేస్తున్నారని తెలిపారు.ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పనిచేస్తున్న ఆ పార్టీ అభ్యర్థులను ప్రజలు గెలిపించాలని కోరారు.నీతి, నిజాయతీగా పనిచేసే సైదులును ప్రజలు ఆశీర్వదించాలన్నారు.10వ తేదీన కోదాడలో వేసే నామినేషన్ కార్యక్రమానికి నాయకులు, కార్యకర్తలు, కార్మికులు, మహిళలు,ప్రజలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.ఈ సమావేశంలో శాఖ కార్యదర్శి ఎన్.సైదులు, పార్టీ సీనియర్ నాయకులు పి.పుల్లయ్య, డీవైఎఫ్ఐ జిల్లా నాయకులు వట్టెపు చిన్న సైదులు,ఉపసర్పంచ్ రావులపెంట బ్రహ్మం, సింగిల్ విండో డైరెక్టర్ నిడికొండ శంభయ్య,ములకలపల్లి సైదులు పాల్గొన్నారు.

కోదాడరూరల్ :సీపీఐ(ఎం) కోదాడ ఎమ్మెల్యే అభ్యర్థి మట్టిపల్లి సైదులును అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆ పార్టీ మండల కార్యదర్శి అలసగాని బ్రహ్మయ్య గురువారం ఒక ప్రకటనలో కోరారు.శుక్రవారం పట్టణంలో జరిగే ఆ పార్టీ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి మట్టిపెలి సైదులు నామినేషన్ కార్యక్రమానికి మండలంలో ఉన్న పార్టీ శ్రేణులు అధికసంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.ఆయన పేద,బడుగు బలహీన, వర్గాల ఆశాజ్యోతిఅన్నారు.పార్టీ కార్యకర్తలు, ప్రజలు, కార్మికులు, యువకులంతా పెద్దఎత్తున కోదాడకు తరలిరావాలని కోరారు.

మోతె: సీపీఐ(ఎం) కోదాడ ఎమ్మెల్యే అభ్యర్థి మట్టిపల్లి సైదులును అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆ పార్టీ మండల కార్యదర్శి ముల్కూరు గోపాల్‌రెడ్డి కోరారు.మండలకేంద్రంలో ఆయన విలేకర్లతో మాట్లాడారు.శుక్రవారం కోదాడ పట్టణంలో మట్టిపల్లి సైదులు నామినేషన్ కార్యక్రమానికి మండలంలోని పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.ఈ సమావేశంలో మండల కమిటీ సభ్యులు గుంటగాని ఏసు, కాంపాటిశ్రీను, కిన్నెర పోతయ్య, బూడిద లింగయ్య,చర్లపల్లి మల్లయ్య, కె.సత్యనారాయణ, బానోతు లచ్చీరాం, వెలుగుమధు, సోమగాని మల్లయ్య, జి.కృష్ణానాయక్ పాల్గొన్నారు.



పంటనష్టపోయిన రైతులను ఆదుకోవాలి

- మండలంలో వరిపైరు నీలమట్టం

నవతెలంగాణ-పాలకవీడు

మండలంలో బుధవారం రాత్రి కురిసిన అకాల వర్షానికి, పంట నష్టపోయిన రైతాంగాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి కందగట్ల అనంతప్రకాష్ డిమాండ్ చేశారు గుడిగుంట్లపాలెం గ్రామంలో స్థానిక ఎంపీటీసీ దొంగల వెంకటయ్య, మరికొద్ది మంది రైతులతో కలిసి నష్టపోయిన పొలాలను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరుగాలం కష్టపడి పండించిన వరి పైరు, తీరా కోతకు వచ్చిన తర్వాత నేల పాలవడంతో రైతులు కన్నీరు మున్నీరవుతున్నారన్నారు.సాగర్ ఆయకట్టు కింద సాగునీరు లేకున్నా, ఉన్న అరకొర నీటి వసతి ఆధారంగా, బోరుబావులపై అదనంగా ఖర్చుపెట్టి సాగుచేపెట్టామన్నారు.పంట పెట్టుబడితో పాటు, అదనంగా నీటి వసతి కోసం అప్పులు చేసి వ్యవసాయం చేస్తే అకాల వర్షం కొంపముంచిందని వాపోయారు.మండలంలోని 22 గ్రామాలలో మూడు వేలకుపైగా ఎకరాల్లో వరిపంట పూర్తిగా నేలమట్టమైందన్నారు.ప్రభుత్వం వ్యవసాయ అధికారుల ద్వారా వాస్తవ నష్టాన్ని అంచనా వేసి, యుద్ధప్రతిపాదికన ఆదుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ దొంగల వెంకటయ్య, తురికొండ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

పంటనష్టపోయిన రైతులను ఆదుకోవాలి

నవతెలంగాణ-నేరేడుచర్ల

అకాలవర్షంతో పంటనష్టపోయిన రైతులను ఆదుకోవాలని రైతుసంఘం మండల కార్యదర్శి పాదూరి శ్రీనివాసరావు డిమాండ్ చేశారు.బుధవారం రాత్రి అకాల వర్షం రావడం ద్వారా చేతికి వచ్చిన పంట అంతా నేలపాలైందన్నారు.నష్టపోయిన రైతాంగాన్ని యుద్ధప్రతిపాదికన పంట నష్టం అంచనా వేసి ఆదుకోవాలని కోరారు.నేరేడుచర్లలో పడిపోయిన పంట పొలాలని రైతుసంఘం బృందం పరిశీలించింది. రైతు ఆరుగాలం కష్టపడి పండించిన పంట మొత్తం పెట్టుబడి పెట్టి తీరా చేతికొచ్చే టైంలో నేలపాలవ్వడం ద్వారా రైతుకు కన్నీరు మిగిలిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. సాగరు నీళ్ల రాకపోవడంతో వేల రూపాయలు వెచ్చించి బావులు ,బోర్లు వేసుకుని కొద్దో గొప్పో పంట పండిస్తే తీరా చేతికొచ్చే టైంలో అకాల వర్షంతో పండిన పంట అంతా నేలపాలైందన్నారు.ఈ కార్యక్రమంలో కొదమగుండ్లనగేష్, ఎడ్లసైదులు, గుర్రం ఏసు, పఠాన్‌జాని, మిరియాల అంజి,తదితరులు పాల్గొన్నారు.





బంగారుకప్‌ను కైవసం చేసుకున్న మోడల్‌స్కూల్ విద్యార్థులు

నవతెలంగాణ-పెన్‌పహాడ్

స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ తెలంగాణ ఆధ్వర్యంలో సూర్యాపేటలో నాలుగునియోజక వర్గాలలో నిర్వహించిన అండర్ 17, అండర్ 14 కబడ్డీ పోటీలలో మండలంలోని అనాజిపురంలోని మోడల్ స్కూల్ విద్యార్థులు సూర్యాపేట నియోజకవర్గం తరపున పాల్గొని మొదటి స్థానంలో నిలచి బంగారం కప్‌ను కైవసం చేసుకున్నారు.కాగా క్రీడాకారులు సీహెచ్.మనోజ్, పి.వినయ్, సాయిరాం, ప్రసన్నలు అండర్ 17 విభాగంలో కప్‌ను గెలుచుకోవడంతో పాటు ఉమ్మడి నల్లగొండ జిల్లాలలో జరిగే కబడ్డీ పోటీలో జిల్లా తరపున పాల్గొనేందుకు ఎన్నికయ్యారని ప్రిన్సిపాల్ ప్రమీల తెలిపారు.ఈ సందర్భంగా క్రీడాకారులను పీఈటీ, ఉపాధ్యాయ, అధ్యాపక బృందం అభినందించారు.

రూ.5,641 కోట్లతో నియోజకవర్గ అభివృద్ధి

- అభివృద్ధిని చూసి ఓటేద్దాం..కిశోర్‌ను గెలిపించుకుందాం
- బీఆర్ఎస్ సీనియర్ నాయకులు పన్నాల సైదిరెడ్డి

నవతెలంగాణ-నూతనకల్

నియోజకవర్గానికి రూ. 5,641 కోట్లకు పైగా నిధులు ఖర్చు చేసి అభివృద్ధి చేసిన గాదరి కిశోర్‌కుమార్‌కు ఓటేసి గెలిపించాలని బీఆర్ఎస్ సీనియర్ నాయకులు పన్నాల సైదిరెడ్డి గురువారం ఒక ప్రకటనలో కోరారు.నియోజకవర్గవ్యాప్తంగా ఆసరా పెన్షన్లు 49,130 మంది లబ్దిదారులకు రూ.947.38 కోట్లు కల్యాణలక్ష్మీ , షాదీముబారక్ పథకం 10,747 మంది లబ్దిదారులకు 104.07 కోట్లు,కేసీఆర్ కిట్టు పథకం 7217 మంది లబ్దిదారులకు రూ.12.84 కోట్లు, రైతు బంధు పథకం 93,929 మంది లబ్దిదారులకు, రూ.1092.19 కోట్లు, రైతు బీమా పథకం 979మంది లబ్దిదారులకు రూ.48.80కోట్లు, తుంగతుర్తి కేంద్రంలో 100 పడకల ఆస్పత్రి నిర్మాణం వంటి కార్యక్రమాలు చేసిన ఘనత కిశోర్‌కుమార్‌కే దక్కిందన్నారు. ప్రతిగ్రామంలో సీసీ రోడ్లనిర్మాణం, మిషన్ భగీరథ ద్వారా తాగునీరు అందజేత, మన ఊరు -మన బడి కార్యక్రమంలో భాగంగా పాఠశాలల్లో పునర్ని ర్మాణం వంటి అనేక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు నిర్వహించిన గాదరిని మూడోసారి గెలిపించాలని కోరారు.



ఎమ్మెల్యేఅభ్యర్థి కిశోర్‌కు ఎన్నికల ఖర్చు నిమిత్తం రూ.13,116 అందజేత

నవతెలంగాణ-తుంగతుర్తి

తుంగతుర్తి మండలం కేంద్రంలో ఎమ్మెల్యే కిశోర్‌కుమార్ శుక్రవారం ఎన్నికల ప్రచారం నిర్వహిస్తుండగా మండల కేంద్రానికి చెందిన గుణగంటి సంతోష్-సింధుజ దంపతుల కుమార్తె గుణగంటి శహన్సీ కేసీఆర్ కిట్ కింద వచ్చిన రూ.13,116లను చిన్నారి ఆయనకు అందజేశారు.చేయూతనందించిన చిన్నారిని ఆయన అభినందించారు.ఈ కార్యక్రమంలో స్థానిక బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.



ప్రత్యేక ప్రార్థనలలో పాల్గొన్న వట్టెజానయ్యయాదవ్

నవతెలంగాణ-పెన్‌పహాడ్

మండలపరిధిలోని దూపాడు గ్రామంలోని ఎల్జెఆర్ మెమోరియల్ బాప్టిస్ట్ సంఘం 27వ వార్షికోత్సవ పండగలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన బీఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థి వట్టెజానయ్యయాదవ్ ప్రత్యేక ప్రార్థనలు చేశారు.ఈ సందర్భంగా చర్చి పాస్టర్ గంటెపంగు ఇమానియేల్ ప్రార్థనలో భాగంగా జానయ్య యాదవ్ ఎమ్మెల్యేగా గెలుపొందాలని ప్రత్యేక ప్రార్థనలు చేసి ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో బీఎస్పీ పట్టణ అధ్యక్షులు గండూరి కృపాకర్, కౌన్సిలర్ ధరావత్ లింగానాయక్, నాయకులు రణపంగ శ్రవణ్, గుగ్గిళ్ల శ్యాంసన్, ఒగ్గు వెంకన్న, కుంభం నాగరాజు, చర్చి సభ్యులు నన్నెపంగ సైదులు, ఇశ్రాయేలు, కార్యదర్శి రవి, శ్యాంసన్, సేవ్యానాయక్ తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) అభ్యర్థులను గెలిపించండి

నవతెలంగాణ-సూర్యాపేట

నిత్యం ప్రజా సమస్యలపై పోరాడుతున్న హుజూర్‌నగర్, కోదాడ సీపీఐఎం అభ్యర్థులైన మల్లులక్ష్మీ, మట్టిపల్లి సైదులును అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు కోరారు.గురువారం స్థానిక ఎంవీఎన్ భవన్‌లో ఎం.శేఖర్ అధ్యక్షతన నిర్వహించిన నియోజకవర్గ స్థాయి బాధ్యుల సమావేశంలో ఆయన మాట్లాడారు.కార్పొరేట్ రాజకీయాలు నడుపుతున్న బీజేపీ, కాంగ్రెస్, బీఆర్ఎస్‌లు ప్రజలకిచ్చిన హామీలను అమలు చేసే పార్టీలు కావని విమర్శించారు. ప్రజాసమస్యలు పరిష్కారం కావాలంటే చట్టసభలకు పార్టీ అభ్యర్థులను పంపించాలన్నారు.డబ్బులతో ఓట్లను కొనుగోలు చేసే పార్టీలను నమ్మకుండా ప్రజా ఉద్యమాల సారథి అయిన పార్టీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు.నేడు హుజూర్‌నగర్‌లో మల్లు లక్ష్మీ నామినేషన్ సందర్భంగా జరిగే బైక్‌ర్యాలీలో అత్యధిక సంఖ్యలో పార్టీ శ్రేణులు పాల్గొనాలని కోరారు.ఈ సమావేశంలో కార్యదర్శి వర్గ సభ్యులు చెరుకు యాకలక్ష్మీ, కోటగోపి,జిల్లా కమిటీ సభ్యులు ఎలుగూరి గోవింద్, వేల్పుల వెంకన్న,ఎం.సైదమ్మ, వీరబోయిన రవి, ధనియాకుల శ్రీకాంత్, కొప్పుల రజిత, ఎం.రాంబాబు,రణపంగి కృష్ణ,తదితరులు పాల్గొన్నారు.



నేడు కోదాడకు డీకే శివకుమార్ రాక

నవతెలంగాణ-కోదాడరూరల్

పట్టణంలో శుక్రవారం కర్నాటక ఉపముఖ్యమంత్రి డికే శివకుమార్, ఆంధ్రప్రదేశ్ మాజీ రెవెన్యూ మంత్రి రఘువీరారెడ్డియాదవ్ సాయంత్రం జరిగే రోడ్‌షో, స్ట్రీట్ కార్నర్ మీటింగ్ ప్రచార కార్యక్రమాలు పాల్గొంటారని గురువారం కాంగ్రెస్ హుజూర్‌నగర్ ఎమ్మెల్యే అభ్యర్థి ఉత్తమ్‌కుమార్ రెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా పెద్దఎత్తున కార్యకర్తలు, నాయకులు పాల్గొని ప్రచార కార్యక్రమాలను విజయవంతం చేయాలని కోరారు.

బీఆర్ఎస్ కార్యాలయం ప్రారంభం

నవతెలంగాణ-మునగాల

మండలకేంద్రంలో బీఆర్ఎస్ ఎన్నికల కార్యాలయాన్ని గురువారం ఆ పార్టీ నియోజకవర్గ నాయకులు సుంకర అజయ్‌కుమార్ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ అభ్యర్థి బొల్లం మల్లయ్యయాదవ్ గెలుపు కోసం సమిష్టిగా కృషి చేయాలని కోరారు.మల్లన్న గెలుపు పేదవాడి అభివృద్ధికి మలుపని చెప్పారు అవకాశవాద రాజకీయ నాయకులకు తగిన విధంగా బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు తొగరు రమేశ్, స్థానిక సర్పంచ్ చింతకాయల ఉపేందర్, సొసైటీ చైర్మెన్లు కందిబండ సత్యనారాయణ, తొగరు సీతారాములు, కృష్ణానగర్ సర్పంచ్ వీరంరెడ్డిలింగారెడ్డి, మునగాల శాఖ అధ్యక్షులు ఉడుం కృష్ణ, ఎల్పీ రామయ్య కోలా ఉపేందర్‌రావు, బీఆర్ ఎస్ మండలఉపాధ్యక్షుడు గోపిరెడ్డి నాగిరెడ్డి,సోమపంగు సైదులు,పాల్గొన్నారు.



నవతెలంగాణ

ప్రజాసమస్యలపై పోరాటానికి కమ్యూనిస్టులు అవసరం



- సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు తుమ్మల వీరారెడ్డి

నవతెలంగాణ-చిట్యాలటౌన్

తెలంగాణ రాష్ట్రంలో గత పదేండ్ల కాలంలో ఎమ్మెల్యేలుగా కమ్యూనిస్టులు లేకపోవడం వల్ల ప్రజల తరపున మాట్లాడడానికి అవకాశం లేకుండా పోయిందని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు తుమ్మల వీరారెడ్డి అన్నారు. చిట్యాల పట్టణ కేంద్రంలో గురువారం జరిగిన పార్టీ సమావేశంలో మాట్లాడుతూ ప్రభుత్వాలను ప్రశ్నించడానికి ప్రజా సమస్యలపై నిలదీయడానికి, కమ్యూనిస్టు అభ్యర్థులు చట్టసభల్లో అవసరం ఉన్నదని అన్నారు. నకిరేకల్ నియోజకవర్గంలో 10 టర్ములు కమ్యూనిస్టులను గెలిపించడం ద్వారా ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకురావడానికి ఉపయోగపడిందని అన్నారు. అలాంటి చరిత్ర కలిగిన నకిరేకల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ బీఆర్ఎస్ అభ్యర్థులు పార్టీలు మారి నియోజకవర్గ ప్రజల ముందు చులకనగా, రాజకీయాలను భ్రష్టు పట్టిస్తున్నారన్నారు. నకిరేకల్ నియోజకవర్గంలో సీపీఐ(ఎం) అభ్యర్థి బొజ్జ చిన్న వెంకులుకు ఎమ్మెల్యేగా అవకాశం కల్పించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. సంవత్సరం క్రితం మునుగోడు లో జరిగిన ఎన్నికలలో కాంగ్రెస్ నుండి బీజేపీకి , బిజెపి నుండి కాంగ్రెస్ మారి పోటీ చేయడం ,వీళ్ళ వ్యాపారం కోసం పదవులను అడ్డం పెట్టుకొని కోట్లకు పడగలెత్తడం తప్ప అభివృద్ధి మీద ఏమాత్రం శ్రద్ధ లేదని అన్నారు. ఇలాంటి వారికి ప్రజలు బుద్ధి చెప్పాలని విజ్ఞప్తి చేస్తున్నాం. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు మేక అశోక్ రెడ్డి, జిట్ట నాగేష్, అవిశెట్టి శంకరయ్య, ఎస్ఆర్ వెంకటేశ్వర్లు, జల్లెల పెంటయ్య ఆరూరి శ్రీనివాస్, పెంజర్ల సైదులు పాల్గొన్నారు.

రాజగోపాల్‌రెడ్డిని చూసి ఊసరవెల్లి సిగ్గుపడుతుంది

- బీఆర్ఎస్ మునుగోడు అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి

నవతెలంగాణ-చండూరు



రంగు రంగు పార్టీలను మారుస్తున్న కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిని చూసి ఊసరవెల్లి సైతం సిగ్గుపడుతుందని బీఆర్ఎస్ మునుగోడు ఎమ్మెల్యే అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి ఎద్దేవా చేశారు. గురువారం ఆయన ఆందోల్ మైసమ్మ గుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించి అక్కడి నుంచి చండూరు వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం స్థానిక చౌరస్తాలో జరిగిన సభలో ఆయన మాట్లాడారు. ఉప ఎన్నిక తరువాత రూ.571కోట్ల నిధులతో నియోజకవర్గంలో అభివృద్ధి పనులను చేపట్టామని అది చూసి మరొక సారి తనను ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. అభివృద్ధి చూసి ప్రతిపక్షాలు ఓర్వలేక పోతున్నాయిని, పనులు ఆపాలని కుట్రలు చేస్తున్నాయన్నారు. రాజగోపాల్ రెడ్డి డబ్బు, మద్యం బలం తో ఒక్క కొబ్బరికాయ కొడితే పనులన్నీ అయ్యిపోతాయని ప్రజలను మోసం చేస్తున్నారని గుర్తు చేశారు. ఎంపీగా, ఎంఎల్సీ గా తెచ్చిన నిధులు తెలీదు కాని డంపింగ్ యార్డు మాత్రం తెచ్చి చౌటుప్పల్‌ను కంపుగా మార్చారని ఎద్దేవా చేశారు. ఒట్టేసి చెబుతున్నా.. అమ్మ నాన్న సాక్షిగా చెబుతున్న చెప్పిన ప్రతిపని చేస్తానాని ఎన్నికల్లో గెలిపించాలని ప్రజలను కోరారు. అంతకుముందు ఆందోల్ మైసమ్మ గుడి నుంచి చండూరు వరకు భారీ జన సందోహంతో ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఎన్నికల రిటర్నింగ్ అధికారికి తన నామినేషన్ పత్రాలను సమర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ రాజ్యసభ సభ్యుడు రాపోలు ఆనంద్ భాస్కర్, రాష్ట్ర కలు గీత కార్పొరేషన్ ఛైర్మన్ పల్లె రవి కుమార్ , చండూరు జెడ్పీటీసీ కర్నాటి వెంకటేశం, మున్సిపల్ చైర్మన్ తోకల చంద్ర కళవెంకన్న, సీనియర్ నాయకులు మునగాల నారాయణ రావు వివిధ మండలాల నాయకులు పాల్గొన్నారు.

టికెట్ నాదే ..గెలుపు నాదే

- బీ ఫామ్‌పై పూర్తిగా నమ్మకం ఉంది
- నామినేషన్ దాఖలు చేసిన పటేల్ రమేశ్‌రెడ్డి



నవతెలంగాణ-సూర్యాపేట

అధిష్టానం బీఫామ్ ఇస్తుందనే పూర్తి భరోసా తనకు ఉందని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పటేల్ రమేశ్‌రెడ్డి అన్నారు.గురువారం స్థానిక ఆర్డీవో కార్యాలయంలో కాంగ్రెస్ అభ్యర్థిగా నామినేషన్ పత్రాలు దాఖలు చేసిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు.అధిష్టానం టికెట్ ఎవ్వరికి కేటాయించిన పార్టీ కోసం కట్టుబడి ఉంటానని తెలిపారు.అయినా నియోజకవర్గంలో తాను పలు కార్యక్రమాల ద్వారా ప్రజలకు దగ్గరయ్యాయని తెలిపారు.తాను రెబెల్‌గా పోటీ చేస్తున్నట్టు వచ్చిన రూమర్ల ను ప్రజలు, పార్టీ కార్యకర్తలు నమ్మొద్దన్నారు.తప్పనిసరిగా అధిష్టానం తనను గుర్తించి టికెట్‌తో పాటు బీఫామ్ ఇస్తుందన్నారు.ప్రజలు తనను, కాంగ్రెస్‌ను ఆదరించడానికి సిద్ధంగా ఉన్నారని చెప్పారు.రాష్ట్రంలో బీఆర్ఎస్‌ను, సూర్యాపేటలో జగదీశ్‌రెడ్డిని చిత్తుగా ఓడించడానికి ప్రజలు ఇప్పటికే సిద్ధమయ్యారని పేర్కొన్నారు.సూర్యాపేట ప్రజల ఆశీస్సులతో నవంబర్ 30 న జరుగనున్న ఎన్నికల్లో తాను గెలుస్తానని దీమా వ్యక్తం చేశారు.

కేసీఆర్ సంక్షేమ పథకాలే బీఆర్ఎస్‌ను గెలిపిస్తాయి

- బీఆర్ఎస్ అభ్యర్థి పైళ్ల శేఖర్‌రెడ్డి

నవతెలంగాణ-భువనగిరి



పదేండ్లుగా రాష్ట్రంలో ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలే బీఆర్ఎస్ ను గెలిపిస్తాయని భువనగిరి నియోజకవర్గం బీఆర్ఎస్ అభ్యర్థి పైళ్ల శేఖర్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం స్థానిక సాయిబాబా గుడి నుండి అంబేద్కర్ చౌరస్తా మీదుగా ఆర్డీవో కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. బీఎస్ శ్రేణులు డప్పు, డోలు, బ్యాండు, మేళాలతో, డక్కీ వాయిద్యాలతో, గిరిజనుల, యువతుల నృత్యాలతో జై తెలంగాణ అంటూ భారీ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి, రాష్ట్ర బీఆర్ఎస్ నాయకులు జిట్టా బాలకృష్ణారెడ్డి, చింతల వెంకటేశ్వర్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థల చైర్మన్ డాక్టర్ జడల అమరేందర్ గౌడ్, జిల్లా రైతు సమన్వయ సమితి చైర్మన్ కొలుపుల అమరేందర్లు, మరో వాహనంలో పైళ్ల శేఖర్ రెడ్డి భార్య పైళ్ల వనిత, కూతురు మాన్వితారెడ్డిలు ఓటర్లకు నమస్కరిస్తూ ముందుకు సాగారు. అనంతరం ఎమ్మెల్యే అభ్యర్థి పైళ్ల శేఖర్ రెడ్డి అతని భార్య ముందు నడుచుకుంటూ వచ్చి కరచలనం చేసి బెస్ట్ ఆఫ్ లక్ చెప్పడంతో ఆర్డీవో కార్యాలయానికి నామినేషన్ వేయడానికి వెళ్లారు. అతనితోపాటు మాజీ ఎమ్మెల్సీ ఎలిమినేటి కృష్ణారెడ్డి, చింతల వెంకటేశ్వర్ రెడ్డి, జిట్టా బాలకృష్ణారెడ్డి, కొలుపుల అమరేందర్, జడల అమరేందర్, చైర్మెన్ ఎనబోయిన ఆంజనేయులు వెళ్లారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శేఖర్ రెడ్డి మాట్లాడుతూ నాటి తెలంగాణ రాష్ట్రంలో అనేక కష్టాలు పడ్డారని నేటి ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో కష్టాల నుండి బయటకు వచ్చారని తెలిపారు తెలంగాణ రాష్ట్రాన్ని పీక తినేందుకు రాబందుల మాదిరిగా ప్రతిపక్షాలు వస్తున్నాయని తెలిపారు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని విజ్ఞప్తి చేశారు ప్రజలు ఆలోచించి విజ్ఞప్తితో తమ ఓటు వినియో గించుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో నాయకులు ఏవి కిరణ్ కుమార్, రచ్చ శ్రీనివాస్, సుధాకర్, రాజేందర్‌రెడ్డి పాల్గొన్నారు.



బీఆర్ఎస్‌లో చేరికలు

నవతెలంగాణ-యాదగిరిగుట్ట

ఆలేర్ నియోజకవర్గంలోని వివిధ గ్రామాల నుండి కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు గురువారం డీసీసీబీ చైర్మెన్ గొంగిడి మహేందర్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు ఈ సందర్భంగా ఆయన పార్టీలో చేరిన వారికి కండువాలు కప్పి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు పెలిమెలి శ్రీధర్ ,యువత అధ్యక్షుడు ముక్కెర్ల సతీష్ ,సెక్రటరీ జనరల్ పాపట్ల నరహరి ,ఆలేరు మండల పార్టీ అధ్యక్షుడు గంగుల శ్రీను,నాయకులు శంకర్ ,ప్రవీణ్ ,కాల మల్లేష్ ,లగ్గాని రమేష్ లు పాల్గొనగా పార్టీలో చేరిన వారిలో యాదగిరిగుట్ట పట్టణం నుండి కంసాని శ్రీహరి ,కంసాని నరసింహ ,రాజపేట మండలం నుండి చెడుదీపు అంబాభాయ్ ,మూలగాని సుధాకర్ ,ఆలేరు మండలం నుండి బుచ్చ గారి బిక్షపతి ,పల్లెర్ల అంజయ్య ,రమేష్ ఆత్మకూరు మండలం నుండి సుంకరి అంజయ్య దుంపల కిషన్‌రెడ్డిలుఉన్నారు.



కుంభం సమక్షంలో కాంగ్రెస్‌లో చేరికలు

నవతెలంగాణ-భువనగిరి రూరల్

భువనగిరి మండలం బస్వాపురం గ్రామ మాజీ సర్పంచ్ , ముదిరాజ్ సంఘం మాజీ అధ్యక్షులు ఉడుత సత్య నారాయణ బీఆర్ఎస్ ను వీడి కాంగ్రెస్ లో చేరగా ఆయనకు భువనగిరి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కుంభం అనిల్ కుమార్ రెడ్డి పార్టీ పండుగ కప్పి సాధారణంగా ఆహ్వానించారు.వారితో పాటు టీడీపీ, బీఆర్ఎస్ పార్టీల నుండి 150 మంది కార్యకర్తలు మూకుమ్మడిగా కాంగ్రెస్ లో చేరగా వారందరికీ కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. చేరిన వారిలో గౌలికరి అశోక్(టీడీపి ప్రధాన కార్యదర్శి, ఉడుత ఉప్పలయ్య (ముదిరాజ్ సంఘం ఉపాధ్యక్షులు), ఉడుత వెంకటేష్, బబ్బురి రాములు, దుసరి శివయ్య, చింతల కొండల్, బొజ్జ వెంకటేష్, నరాల మల్లేష్, నాగపూరి వెంకటేష్, ఎండీ అలిముద్దీన్, అర్కుళ్ల పాండు, రాజు, గుండగళ్ళ కృష్ణ,నాగపూరి బాల నర్సయ్య, బొజ్జ భాస్కర్, నరాల బాలయ్య లు ఉన్నారు. వీరందరు కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం కృషి చేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం ఇటీవల మరణించిన మచ్చ పెద్ద రాములు గౌడ్ వారి కుటుంబాన్ని పరామర్శించారు.ఈ కార్యక్రమంలో టీపీసీసీ డెలిగేట్ తంగెల్లపల్లి రవికుమార్ తో పాటు మండల, గ్రామ ప్రజా ప్రతినిధులు,ముఖ్యనాయకులు పాల్గొన్నారు.



నామినేషన్ దాఖలు చేసిన భాస్కర్‌రావు

నవతెలంగాణ-మిర్యాలగూడ

బీఆర్ఎస్ పార్టీ మిర్యాలగూడ నియోజకవర్గ అభ్యర్థిగా నల్లమోతు భాస్కర్ రావు గురువారం నామినేషన్ దాఖలు చేశారు. ఎన్నెస్పీ క్యాంపు లో ఉన్న అమరవీరుల స్తూపంవద్ద నివాళులు అర్పించి వేలాది మంది కార్యకర్తలతో భారీ ర్యాలీ నిర్వహించారు. రౌండ్ వద్ద ఏర్పాటు చేసిన సమావేశంలో భాస్కర్ రావు మాట్లాడుతూ విస్తృత సంక్షేమ పథకాలతో సీఎం కేసీఆర్ సాగిస్తున్న పాలన దేశానికే ఆదర్శంగా నిలుస్తుంది అన్నారు. మ్యానిఫెస్టో లో పొందు పరిచిన మేరకు రూ.5016 ఆసరా పెన్షన్, రూ.400 లకే గ్యాస్ సిలిండర్, సన్నబియ్యం, ఇండ్ల స్థలాలు, ఇంటి నిర్మాణానికి ఋణం, మహిళల బీమా పథకాల కొనసాగింపుకు ప్రజలు కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు.

వేముల వీరేశం ప్రత్యేక పూజలు

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

మండలంలోని చెర్వుగట్టులో శ్రీ శ్రీ పార్వతి జడల రామలింగేశ్వర స్వామి వారి దేవస్థానంలో గురువారం నకిరేకల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వేముల వీరేశం ప్రత్యేక పూజలు నిర్వహిoచారు. అనంతరం నామినేషన్‌కి బయలుదేరారు. వారితో శాసనమండలి డిప్యూటీ మాజీ చైర్మన్ నేతి విద్యాసాగర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉన్నారు.



50 వేల మెజారిటీతో గెలుపొందడం ఖాయం

నవతెలంగాణ-హుజూర్‌నగర్‌టౌన్

హుజూర్‌నగర్ నియోజకవర్గానికి జరగనున్న శాసనసభ ఎన్నికల్లో తాను కాంగ్రెస్ అభ్యర్థిగా 50వేల మెజారిటీతో గెలుపొందడం ఖాయమని కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి నల్లమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి దీమా వ్యక్తం చేశారు.గురువారం ఆయన నామినేషన్ దాఖలు చేసి అనంతరం మాట్లాడారు.బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో విసిగి వేసారిపోయిన నియోజకవర్గ ప్రజలు తనను భారీ మెజార్టీతో గెలిపించేందుకు సిద్ధమయ్యారన్నారు.50వేల పైచిలుకు ఓట్ల మెజార్టీతో గెలుస్తానని, ఒక్క ఓటు తగ్గినా రాజకీయాల నుండి తప్పుకుంటానని తెలిపారు.రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయమని, నియోజకవర్గాన్ని ప్రగతిపథంలో ముందుకు తీసుకెళ్తామన్నారు. నాలుగేండ్లుగా అధికార పార్టీ నాయకుల దోపిడీవ్యవస్థ, దౌర్జన్యం, అక్రమార్జనలకు అడ్డూఅదుపూ లేకుండా పోయిందన్నారు.తనకు పిల్లలు లేరని, హుజూర్‌నగర్ ప్రాంత ప్రజలే తనకు బిడ్డలతో సమానమని పేర్కొన్నారు.రాష్ట్రంలో బీఆర్ఎస్ పాలనపై విమర్శలు కురిపించారు.ఈ కార్యక్రమంలో టీపీసీసీ సభ్యులు దొంగరి వెంకటేశ్వర్లు,కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు తన్నీరు మల్లికార్జునరావు, మఠంపల్లి మండల అధ్యక్షులు భూక్యా మంజీ నాయక్ పాల్గొన్నారు.





గులాబీ జెండా ఎగరడం ఖాయం : చిరుమర్తి

నవతెలంగాణ-నకిరేకల్

రానున్న ఎన్నికల్లో నకిరేకల్‌లో గులాబీ జెండా ఎగరడం ఖాయమని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చిరుమర్తి లింగయ్య ధీమా వ్యక్తం చేశారు. గురువారం నామినేషన్ కార్యక్రమం సందర్భంగా జరిగిన ర్యాలీలో ఆయన మాట్లాడారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి చేరాయన్నారు. ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్య యాదవ్, జిల్లా పరిషత్ చైర్మన్ బండా నరేందర్ రెడ్డి, రాష్ట్ర నాయకులు డాక్టర్ చెరుకు సుధాకర్, గొర్రెల మేకల పెంపక%శీ%దారుల కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ దూదిమెట్ల బాలరాజు యాదవ్, నాయకులు చేపూరి రవీందర్ చింతల సోమన్న తదితరులు పాల్గొన్నారు.

కూతురి చేతులమీదుగా నామినేషన్ పత్రాలు

నవతెలంగాణ-నార్కట్‌పల్లి



బీఆర్ఎస్ నకిరేకల్ ఎమ్మెల్యే అభ్యర్థి చిరుమర్తి లింగయ్య గురువారం నామినేషన్ దాఖలు చేయడానికి ముందు నార్కట్‌పల్లిలో తన స్వగృహంలో ప్రత్యేక పూజలు చేసి తన సెంటిమెంట్ అయిన తన కూతురు చేతుల మీదుగా నామినేషన్ పత్రాలు స్వీకరించారు. అనంతరం మండల పరిధిలోని శ్రీ పార్వతి జడల రామలింగేశ్వర స్వామి దేవస్థానంలో నామినేషన్ పత్రాల కు ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలోజిల్లా ప్రజా పరిషత్ చైర్మన్ బండ నరేందర్ రెడ్డి, రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్య యాదవ్, సీనియర్ నాయకులు చెరుకు సుధాకర్, రాష్ట్ర నాయకులు గుత్తా అమిత్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రేగట్టే మల్లికార్జున్ రెడ్డి పాల్గొన్నారు.

మాటలకే పరిమితమైన ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

- బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డి

నవతెలంగాణ-హుజూర్‌నగర్

కాంగ్రెస్ హుజూర్‌నగర్ నియోజకవర్గ అభ్యర్థి ఈ ప్రాంత అభివృద్ధికి చేసిందేమీ లేదని, కేవలం మాటలకే పరిమితమయ్యారని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డి ఆరోపించారు. గురువారం స్థానిక దేవాలయాల్లో పూజా కార్యక్రమాలు నిర్వహించిన అనంతరం తహసీల్దార్ కార్యాలయంలో నామినేషన్‌పత్రాలు సమర్పించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు.రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే తన ముఖ్యమంత్రి అవుతానని కేంద్రంలో అధికారంలోకి వస్తే కేంద్రమంత్రి అవుతానని ఆ రకంగా చెప్పుకుంటూ కాలమెళ్లదీస్తున్నాడే తప్ప వాస్తవానికి ఏపీజరిగే పని కావన్నారు.తాను హుజూర్‌నగర్ ఎమ్మెల్యే ఆయన తదుపరి అనేక సంక్షేమ కార్యక్రమాలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి నియోజకవర్గ అభివృద్ధికి బాటలు వేశానన్నారు.తనను మళ్ళీ ఎమ్మెల్యేగా అధిక మెజార్టీతో గెలుస్తానని దీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ తొలిదశ ఉద్యమకారుడు శ్రీకాంతాచారి తల్లి శంకరమ్మ, మఠంపల్లి ఎంపీపీ, గట్టు శ్రీకాంత్‌రెడ్డి,మాజీ ఎంపీపీ నర్సింగ్ వెంకటేశ్వర్లు,శివారెడ్డి, చిట్యాల అమర్‌నాథ్‌రెడ్డి పాల్గొన్నారు.



24 గంటలు కట్టుదిట్టమైన నిఘా ఉంచాలి

- జిల్లా ఎన్నికల అధికారి హనుమంతు కే.జెండగే

నవతెలంగాణ -భువనగిరి రూరల్

నగదు, మద్యం అక్రమ రవాణా జరగకుండా 24 గంటలు కట్టుదిట్టమైన నిఘా ఉంచాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ హనుమంతు కే జెండగే పోలీసు అధికారులకు సూచించారు. గురువారం నాడు ఆయన ఆలేరులో అంతర్ జిల్లా చెక్ పోస్టును ఆకస్మికంగా తనిఖీ చేశారు. 24 గంటలు పకడ్బందీ నిఘా ఉంచాలని, ఎలాంటి నగదు, మద్యం అక్రమ రవాణా కాకుండా చూడాలని, ప్రతి వాహనాన్ని చెక్ చేయాలని సూచించారు.



తెలంగాణ ఇచ్చిన సోనియమ్మ రుణం తీర్చుకోవాలి

- ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

నవతెలంగాణ-ఆలేరుటౌన్



తెలంగాణ స్వరాష్ట్ర సాధారణని సహకారం చేసిన సోనియాగాంధీ రుణం, ఆలేరు కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ అభ్యర్థి బీర్ల ఐలయ్యకు ఓటు వేసి రుణం తీర్చుకోవాలని, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కి స్టార్ క్యాంపియన్, పార్లమెంటు సభ్యులు కోమటిరెడ్డి,వెంకట్‌రెడ్డి అన్నారు. ఆలేరు నియోజకవర్గ కేంద్రంలో గురువారం సాయిబాబా ఆలయం సమీపంలో ఏర్పాటుచేసిన బహిరంగ సభలో ప్రజలను ఉద్దేశించి వెంకట్ రెడ్డి మాట్లాడారు. నియోజకవర్గ పేదలబంధు బీర్ల ఐలయ్య పదవి లేకుండానే కరోనా సమయంలో, బిర్ల ఫౌండేషన్ ఏర్పాటు చేసి ప్రజలకు సేవలందించారని గుర్తు చేశారు. నాలుగు కోట్ల ప్రజల ఆకాంక్షను నెరవేర్చిన సోనియమ్మను, దేవతగా అన్న కేసీఆర్ నేడు తూలనాడుతున్నాడన్నారు. ఐలయ్యని గెలిపిస్తే , ఆలేరు రెవిన్యూ డివిజన్, ఆర్థిఓ పాయింట్ ,రఘునాథపురం, మండలం ఏర్పాటు చేస్తామని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ ఆలేరు నియోజకవర్గ అభ్యర్థి బీర్ల ఐలయ్య మాట్లాడుతూఆలేరు ప్రజలు ఒక్కసారి ఎమ్మెల్యేగా అవకాశం ఇవ్వండి. ప్రాణం ఉన్నంతవరకు పని చేస్తా అని వేడుకున్నారు. వర్గంలో ఆర్ గ్యారంటీ స్కీములు అమలు చేస్తానన్నారు. తీన్మార్ మల్లన్న మాట్లాడుతూ 24 గంటలు కరెంటు ఇస్తున్నానని, మిషన్‌కాకతీయ ద్వారా కాలువలు నిర్మాణం చేస్తే కరెంటుతో ఏంపని అని సీఎం కేసీఆర్‌ను నిలదీశారు. టీపీసీసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, చామల. కిరణ్ కుమార్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు,సంజీవరెడ్డి, జనగాం, ఉపేందర్ రెడ్డి,కసిరెడ్డి నారాయణ రెడ్డి,ఎంపీపీ. అశోక్, శ్రీశైలం,ఆకవరం.మోహనరావు కే.వెంకటేశ్వరరాజు, కానుగు బాలరాజు,సమావేశాన్ని ఉద్దేశించి మాట్లాడారు. అంతకుముందు శ్రీ కనకదుర్గ ఆలయం నుండి తహసీల్దార్ కార్యాలయం వరకు భారీ ర్యాలీగా వెళ్లి బీర్ల ఐలయ్య నామినేషన్ దాఖలు చేశారు.కిలోమీటర్ దూరం నుండే పోలీసులు వాహనాల నిలిపివేశారు. కార్యకర్తలు బాణాసంచా పేల్చి సంబరాలు నిర్వహించారు. ఆలేరు, మోటకొండూరు, రాజపేట,తుర్కపల్లి, ఆత్మకూరు, గుండాల,బొమ్మలరామారం, యాదగిరిగుట్ట మండలాల నుండి కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు, మండల,గ్రామ శాఖ అధ్యక్షులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌కు ఎదురులేదు.. కేసీఆర్‌కు తిరుగులేదు

- కాంగ్రెస్‌కు ఓటేస్తే చీకట్లే
- సూర్యాపేటలో బీఆర్ఎస్ విజయం ఖాయం,
- బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేట

రాష్ట్రంలో బీఆర్ఎస్‌కు ఎదురులేదని..కేసీఆర్‌కు తిరుగులేదు.ఏడు దశాబ్దాల ప్రజాస్వామ్యపాలనలో ఇచ్చిన మేనిఫెస్టోను నూటికి నూరు శాతం అమలు చేసిన ఏకైక పార్టీ దేశంలో బీఆర్ఎస్ మాత్రమే అని బీఆర్ఎస్ అభ్యర్థి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి అన్నారు.గురువారం పట్టణంలో భారీగా తరలి వచ్చిన బీఆర్ఎస్ శ్రేణులు ఆశీస్సుల నడుమ స్థానిక ఆర్డీవో కార్యాలయంలో నామినేషన్ వేసిన అనంతరం జరిగిన భారీ ర్యాలీలో ఆయన మాట్లాడారు. సూర్యాపేట ప్రజలకు 2014 ,2018 లో ఇచ్చిన ప్రతీ హామీ నెరవేర్చిన అన్నారు. చెప్పకున్నా మెడికల్ కాలేజ్ తీసుకువచ్చి సూర్యాపేటను మెడికల్ హబ్‌గా చేశామన్నారు.మానవీయ దృక్పథంతో కేసీఆర్ తీసుకొచ్చిన ఎన్నో పథకాలు ప్రజల జీవితాల్లో వెలుగులు నింపాయన్నారు. సూర్యాపేటతో పాటు ఉమ్మడి నల్లగొండ జిల్లాలో బీఆర్ఎస్‌కు ఎదురులేదని అదేవిధంగా కేసీఆర్ కు తిరుగులేదన్నారు.70 ఏండ్లలో జరగని అభివృద్ధిని కేవలం ఆరేండ్ల కాలంలో చేసిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలోని బీఆర్ఎస్‌దేనన్నారు.తలసరి ఆదాయం,విద్యుత్ వినియోగంలో దేశంలోనే నెంబర్‌వన్‌గా తెలంగాణ రాష్ట్రం ఉందన్నారు.సూర్యాపేటలో కూడా ప్రజలు మరోసారి బీఆర్ఎస్ పాలనను కోరుకుంటున్నారని పేర్కొన్నారు. జిల్లా లో 12 కు 12 స్థానాలలో గులాబీ జెండా ఎగురవేయడం ఖాయం జోస్యంచెప్పారు.కాంగ్రెస్‌కు ఓట్లేస్తే చీకట్లేనన్నారు.సూర్యాపేటలో తాను గెలవడం ఖాయమన్నారు.. సూర్యాపేట ను ప్రపంచ స్థాయి పట్టణాల్లో ఒకటిగా నిలబెట్టడమే తన చిరకాల కోరిక అన్నారు.వచ్చే నెల 30 వ తేదీ వరకు ఇదే జోష్ ను కనబరిచి ప్రతిపక్షాలకు దిమ్మ తిరిగేలా తమ ఓటు తో సమాధానం ఇవ్వాలని మంత్రి పిలుపునిచ్చారు.



పలు దేవాలయాల్లో పూజలు చేసిన మంత్రి

నామినిషన్ ప్రక్రియ ముందు తమ కుటుంబానికి సెంటిమెంట్‌గా వస్తున్న పలు ఆలయాలను జగదీశ్‌రెడ్డి సందర్శించారు.తొలుత ఆత్మకూర్ మండలం నెమ్మికల్ దండుమైసమ్మ ఆలయాన్ని సందర్శించి అమ్మవారి ఆశీర్వాదం తీసుకున్నారు.ఆ తర్వాత నకిరేకల్ నియోజకవర్గంలోని పాలెం లక్ష్మీనర్సింహాస్వామి ఆలయంలో నామినేషన్ పత్రాలకు ప్రత్యేక పూజలు నిర్వహించి, ముడుపుకట్టి స్వామి వారి ఆశీర్వాదం తీసుకున్నారు.అక్కడ నుండి అర్వపల్లిలోని శ్రీశ్రీశ్రీ యోగానంద లక్ష్మీ నృసింహ స్వామి ఆలయంలో బీఆర్ఎస్‌తుంగతుర్తి అభ్యర్థి గాదరి కిశోర్ కుమార్‌తో కలిసి పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు.అనంతరం సూర్యాపేట పట్టణం లోని శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేకపూజలు నిర్వహించారు.తర్వాత తన నివాసానికి చేరుకుని అక్కడ తన తండ్రి చంద్రారెడ్డి, అక్కా- బావ కట్టా శేఖర్‌రెడ్డి- రేణుక దంపతులకు, అన్న వదినలు రమేశ్‌రెడ్డి మణిమాల దంపతులకు పాదాభివందనం చేశారు.అనంతరం నియోజకవర్గ నలుమూలల నుండి స్వచ్ఛందంగా తరలివచ్చిన పార్టీ నేతలు,కార్యకర్తల నినాదాల నడుమ ధర్మభిక్షం చౌరస్తాకు వెళ్లారు. అక్కడి నుండి పాదయాత్ర ద్వారా ర్యాలీగా బయల్దేరి తన నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు.

చివరి శ్వాస వరకు కాంగ్రెస్‌లోనే

- అధిష్టానం నిర్ణయానికి కట్టుబడి ఉంటా
- నామినేషన్ దాఖలు చేసిన మాజీమంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేట



ఎన్నికల్లో టికెట్ నాదే గెలుపు నాదేనని, అందులో అనుమానాలు లేవని టీపీసీసీ సీనియర్ ఉపాధ్యక్షుడు మాజీమంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి అన్నారు.గురువారం స్థానిక ఆర్డీవో కార్యాలయంలో నామినేషన్ దాఖలు చేసిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. ఎన్నికల్లో సూర్యాపేట అసెంబ్లీ స్థానం నుండి కాంగ్రెస్ తరపున తానే పోటీలో ఉంటానని పేర్కొన్నారు. నామినేషన్ దాఖలు సందర్భంగా ఎవరికీ సమాచారం ఇవ్వకపోయిన సరే భారీగా పార్టీ శ్రేణులు తరలిరావడం తనకు ఆనందనిస్తుందని తెలిపారు.జనం రాకతో తాను మెజార్టీతో గెలుస్తానని ఆయన స్పష్టం చేశారు.నాలుగుతరాలుగా కాంగ్రెస్‌లో ఉన్న తనపై ఆరోగ్యం బాగా లేదని దుష్ప్రచారం చేయడం దురదృష్టకరమన్నారు.దయచేసి ప్రజలు, కార్యకర్తలు ఎవరు దుష్ప్రచారాన్ని నమ్మొద్దని విజ్ఞప్తి చేశారు.అధిష్టానం టిక్కెట్, బీఫామ్ తనకే ఇస్తుందని దీమా వ్యక్తంచేశారు.తన పుట్టుక కాంగ్రెస్ అని.. చివరి శ్వాస వరకు కాంగ్రెస్‌లోనే ఉంటానని పేర్కొన్నారు.ఎవరు పార్టీలో లేనప్పుడు తానొక్కడినే ఎమ్మెల్యే గా గెలిచిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు.రాష్ట్రవ్యాప్తంగా పార్టీ కోసం పనిచేశానని, ఇండిపెండెంట్‌గా తుంగతుర్తి నుండి పోటీ చేసి గెలుపొందానన్నారు.కాగా ఎన్ని అవకాశాలు వచ్చినా పార్టీ మారకుండా తిరిగి కాంగ్రెస్‌లోనే ఉన్నానని తెలిపారు.అలాంటి నిబద్ధతగల తనకు అధిష్టానం టికెట్ కేటాయింపులో జాప్యం చేయడం తగదన్నారు.తనకు ఎలాంటి గ్రూపులు లేవని, తనది కాంగ్రెస్,సోనియా గ్రూపు అని పేర్కొన్నారు.పార్టీని అధికారంలోకి తేవడమే లక్ష్యంగా పని చేస్తానని చెప్పారు.తనపై చేస్తున్న కుట్రలను,దుష్ప్రచారాలను కార్యకర్తలు తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు.నామినేషన్ దాఖలుకు ముందు స్థానిక రెడ్‌హౌజ్ నుండి దామోదర్‌రెడ్డి కార్యకర్తలు, అభిమానుల నడుమ భారీ ర్యాలీ నిర్వహించారు.

పోస్ట్ ఆఫీస్ ద్వారా పాలసీ చేయాలి



నవతెలంగాణ-రాజపేట

టాటా యాక్సిడెంట్ పాలసీ ద్వారా ముక్కెర్ల యాదగిరి భార్య నామిని అయిన హేమలతకు మంజూరి అయినా పది లక్షల రూపాయల చెక్కును బుధవారం రాజపేటలో పోస్టల్ శాఖ అధికారులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు ప్రతి ఒక్కరూ పాలసీ చేసుకోవాలని వివరించారు. ఈ కార్యక్రమంలో భువనగిరి సబ్ డివిజన్ అసిస్టెంట్ సూపరిండెంట్ కొండా భూమయ్య,రీజనల్ మేనేజర్ భాస్కర్, సౌత్ జోన్ డీజీఎం గోవింద రాజన్, ఐపిపిబి బోనిగిరి బ్రాంచ్ సీనియర్ మేనేజర్ నవీన్, ముఖ్య అతిథిగా రిటైర్డ్ ఎంఈఓ బల్ల దామోదర్ పోస్ట్ ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు.

బెల్ట్ షాపుల్లో అక్రమ మద్యం పట్టివేత

- ఎక్సైజ్ సీఐ టి,దీపిక

నవతెలంగాణ-ఆలేరు టౌన్



శాసనసభ ఎన్నికల నేపథ్యంలో ఆలేరు ఎక్సైజ్ పరిధిలో బెల్ట్ షాప్ లలో ఆక్రమంగా అమ్ముతున్న మద్యాన్ని విస్తృత తనిఖీల్లో భాగంగా పట్టుకున్నట్లు ఆలేరు ఎక్సైజ్ సిఐ, టి. దీపిక గురువారం తెలిపారు. జిల్లా స్థాయి ఉన్నత అధికారుల సూచన మేరకు, ఆలేరు , రాజపేట, మోటకొండూరు, తుర్కపల్లి, యాదగిరిగుట్ట మండలాల పరిధిలో అక్రమ మద్యం అమ్ముతున్న వారిని తనిఖీలు నిర్వహిస్తూ పట్టుకున్నట్లు చెప్పారు. అక్రమమధ్య అమ్ముతున్నట్లయితే ఎక్సైజ్ పోలీసులకు సమాచారం అందించాలన్నారు.సెప్టెంబర్ తొమ్మిదవ తేదీ నుండి 85 కేసులు మొత్తం. ఇందులో 34 లిక్కర్ కేసులు. 28మంది వ్యక్తులపై కేసు నమోదు.158 లీటర్ల లిక్కర్ 100 లీ. బీరు బాటిల్లు స్వాధీనం చేసుకున్నారు సీజ్ చేశారు. వీటి విలువ ఒక లక్ష 87 వేల రూపాయలు. 2 బైకులు స్వాధీనం చేసుకున్నట్లు తెలియజేశారు. ఈనెల 28వ తేదీ సాయంత్రం ఐదు గంటల నుండి 30వ తేదీ పోలింగ్ ముగిసే వరకు, డిసెంబర్ మూడో తేదీ ఓట్ల లెక్కింపు రోజు ఒక రోజు వైన్ షాపులు, కళ్ళు దుకాణాలు, బార్ షాపులు మూసివేయనున్నట్లు చెప్పారు. ఎస్సైలు నందిని, మల్లేశం, కానిస్టేబులు సెమీ కుమార్, కానిస్టేబుళ్లు సిబ్బంది పాల్గొన్నారు.

ఆందోల్ మైసమ్మ వద్ద కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి పూజలు

నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్



మునుగోడు బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి గురువారం నామినేషన్ పత్రాలతో ఆందోల్ మైసమ్మ వద్ద పూజలు నిర్వహించారు. అనంతరం భారీ ర్యాలీతో చండూరు నామినేషన్ కేంద్రానికి తరలి వెళ్లారు. ఈ సందర్భంగా కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ మునుగోడు అభివృద్ధి చెందాలంటే కేసీఆర్ సంక్షేమ పథకాలను కొనసాగించాల్సిన అవసరముందని తెలిపారు. మునుగోడులో బీఆర్ఎస్ అభ్యర్థి నన్ను మరొకసారి గెలిపించి మిగిలిపోయిన అభివృద్ధి పనులు చేసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో కల్లుగీత కార్పొరేషన్ రాష్ట్ర అధ్యక్షులు పల్లె రవికుమార్ గౌడ్, మాజీ జెడ్పిటిసి సభ్యులు పెద్దిటి బుచ్చిరెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి,బీఆర్ఎస్ మండల,పట్టణ అధ్యక్షులు నిరంజన్ గౌడ్, ముత్యాల ప్రభాకర్ రెడ్డి,రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షులు కొత్త పర్వతాలు యాదవ్,బిఆర్ టియు జిల్లా అధ్యక్షులు ఢిల్లీ మాధవరెడ్డి సర్పంచులు ఎలువర్తి యాదగిరి,కళ్యాం శ్రీనివాసరెడ్డి, శ్రీనివాసరెడ్డి,మాజీ సర్పంచ్ ఆల్మాసిపేట కిష్టయ్య, చిన్నం బాలరాజు కురుమ తదితరులు పాల్గొన్నారు.

వికలాంగులకు కేసీఆర్ ప్రభుత్వం భరోసా

నవతెలంగాణ-ఆలేరు టౌన్



తెలంగాణ స్వరాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ నేతృత్వంలోని బీఆర్ఎస్ ప్రభుత్వం వికలాంగులకు భరోసా కల్పిస్తూ, ప్రభుత్వ పథకాలలో ప్రాధాన్యత కల్పించిందని జిల్లా వికలాంగుల నాయకులు బండ. జహంగీర్ అన్నారు. మండల కేంద్రంలో గురువారం బీఆర్ఎస్ కార్యాలయంలో నిర్వహించిన వికలాంగుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆలేరు నియోజకవర్గం అభివృద్ధికి సునీత ఎనలేని కృషి చేశారన్నారు. కేసీఆర్ ప్రభుత్వం 4016 ఇస్తూ వికలాంగులకు భరోసా ధైర్యం నింపి వికలాంగుల జీవితాల్లో వెలుగులు నింపినదన్నారు. మూడవసారి బిఆర్ఎస్ ప్రభుత్వం వస్తే 4016 నుండి 5016 లు, సంవత్సరం సంవత్సరం 6016 వరకు పెంచుతామని హామీ ఇచ్చారని గుర్తు చేశారు. 2021 సంవత్సరంలో వికలాంగులకు మోటర్ సైకిల్ ఇచ్చిన ఘనత గొంగిడి సునీత మహేందర్ రెడ్డికి దక్కుతుందన్నారు. ఎమ్మెల్యే అభ్యర్థి గొంగిడి సునీతకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. . ఈ సమావేశంలో వికలాంగుల అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఆర్థిక సహాయం అందజేత



నవతెలంగాణ-బొమ్మలరామారం

మండలంలోని తిరుమలగిరి గ్రామంలో శ్రీనివాస్ నాయక్ కూతురి వివాహానికి సర్పంచ్ నానవత్ అశోక్ నాయక్ ,ఉప సర్పంచ్ శేఖర్,కుమార్, నిరుపేద కుటుంబానికి చెందిన శ్రీనివాస్ నాయక్ కూతురి వివాహానికి ఆర్థిక సహాయం అందజేసారు. అనంతర నునావత్ బిక్షు నాయక్ 12 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేసారు. ఈ కార్యక్రమంలో పలువరు నాయకులు ఉన్నారు.

బీర్ల ఐలయ్యను భారీ మెజార్టీతో గెలిపిస్తాం

- సీపీఐ జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు

నవతెలంగాణ -రాజాపేట



బీర్ల ఐలయ్యను భారీ మెజార్టీతో గెలిపిస్తామని సీపీఐ జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు అన్నారు. గురువారం రాజపేట మండలం రఘునాథపురం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి మాట్లాడారు. ఇండియా కూటమి దేశంలో అధికారంలోకి రావాల్సిన బాధ్యత ఎంతైనా ఉన్నదని, అందులో భాగంగా రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీతో సిపిఐ పార్టీ పొత్తు కుదిరినదన్నారు. కెసిఆర్ పాలనను ప్రజలెవరు మెచ్చడం లేదని అన్నారు. ఆలేరు అభివృద్ధి శూన్యమన్నారు. సేవాపరుడు, పదవి లేకున్నా పేద ప్రజలను ఆదుకుంటున్న ఆలేరు కాంగ్రెస్ అభ్యర్థి బీర్ల ఐలయ్యను భారీ మెజార్టీతో గెలిపించుకోవాల్సిన బాధ్యత ఆలేరు ప్రజలపై ఉన్నదన్నారు. ఆయన వెంట సిపిఐ మండల కార్యదర్శి చిగుళ్ల లింగం, బొడ్డుల ఆదినారాయణ, రచ్చ నర్సింలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు బుడిగ పెంటయ్య సర్పంచ్ గాడి పల్లి శ్రవణ్, పాల్గొన్నారు.

బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి గెలుపొందాలని పూజలు

నవతెలంగాణ-రామన్నపేట

నకిరేకల్ నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి చిరుమర్తి లింగయ్య గెలుపొందాలని కోరుతూ నామినేషన్ వేస్తున్న సందర్భంగా స్థానిక మాజీ వైస్ ఎంపీపీ బద్దుల ఉమా రమేష్ గురువారం మండలంలోని నిధాన్ పల్లి గ్రామంలోని మల్లన్న గుట్టపై ఉన్న శ్రీ భ్రమరాంబిక సమేత మల్లికార్జున స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ అసెంబ్లీ ఎన్నికలలో చిరుమర్తి లింగయ్య భారీ మెజార్టీతో గెలుపొందాలని ఆమె ఈ సందర్భంగా దేవుడిని వేడుకున్నట్లు తెలిపారు.

న్యాయవిజ్ఞానంపై అవగాహన కలిగి ఉండాలి



- ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ప్రదీప్

నవతెలంగాణ-రామన్నపేట

ప్రతి పౌరుడు న్యాయవిజ్ఞానంపై అవగాహన కలిగి ఉండాలని ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ న్యాయమూర్తులు ఏ.ప్రదీప్, చందన తెలిపారు. మండల్ లీగల్ సర్వీస్ అథారిటీ ఆధ్వర్యంలో గురువారం స్థానిక ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జ్ కోర్టు ఆవరణలో న్యాయ సేవ అధికార సంస్థ దినోత్సవం పురస్కరించుకొని న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజీమార్గమే శ్రేయస్కరమని రాజీ తత్వాన్ని కలిగి ఉండాలన్నారు. కేసుల సత్వర పరిష్కారానికి న్యాయవాదులు క్లైంట్లు, ప్రజలు, పోలీసుయంత్రాంగం, అంతా కూడా సహకరించి, కేసుల సత్వరం పరిష్కరించుకోవడానికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏజీపీ ఉయ్యాల హనుమంతు, పి పి ఖాజాఅలి, న్యాయవాదులు దూశర్ల నరేంద్ర రావు, పాల్వంచ జగతయ్య, మామిడి వెంకట్ రెడ్డి, యాదాసు యాదయ్య, డేవిడ్, సంగిశెట్టి బాలరాజు, దినేష్, నోముల స్వామి, సత్తయ్య పాల్గొన్నారు.

చంద్ర పుల్లారెడ్డి అమరత్వం చిరస్మరణీయం

నవ తెలంగాణ -ఆలేరు టౌన్



సీపీఐ ఎంఎల్ పార్టీ ఏర్పాటు లో ఒకరు, చంద్ర పుల్లారెడ్డి పుల్లారెడ్డి అమరత్వం చిరస్మరణీయం అని, న్యూ డెమోక్రసీ డివిజన్ కార్యదర్శి ఇక్కీరి. సహదేవ్, బెజాడి.కుమార్ అన్నారు.ఆలేర్ సీపీఐ ఎం ఎల్ న్యూడెమోక్రసీ పార్టీ కార్యాలయం లో కామ్రేడ్ చంద్ర పుల్లారెడ్డి 39 వ వర్ధంతి సభ వేరువేరుగా నిర్వహించారు.ముందుగా పుల్లారెడ్డి చిత్ర పటానికి పూలమాలలు వేసి మౌనం పాటించి నివాళులర్పించరు ఈ సందర్భంగా మాట్లాడుతూ దున్నేవానికి భూమి దక్కాలని ప్రతిఘటన పోరాటాలే శరణ్యమని కామ్రేడ్ చంద్ర పుల్లారెడ్డి పీడిత తాడిత ప్రజల కోసం తన జీవితాన్ని అంకితం చేశాడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పద్మ.సుదర్శన్, గడ్డం.నాగరాజు, పంజల. మురళి, బర్మ. బాబు, ఇక్కిరి. కుమార్,బుస. శ్రిషెలం, మర్జోడు.సిద్దేశ్వర్,, ఏలగందుల.సిద్దులు, ఇక్కిరీ. శ్రీనివాస్, మలోతు.మోతిలాల్, బుడిగే లక్ష్మయ్య తదితులుపాల్గొన్నారు.

బాధ్యులపై చర్యలు తీసుకోవాలి



నవతెలంగాణ-రామన్నపేట

బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ బుధవారం మండలంలోని ఇంద్రపాలనగరంలో ఆత్మహత్యకు పాల్పడిన కంబాలపల్లి మల్లేష్ కుటుంబ సభ్యులు, గ్రామస్తులు గురువారం మండల కేంద్రంలోని సుభాష్ సెంటర్ లో రోడ్డుపై బైఠాయించి రాస్తారోకో నిర్వహించారు. ఎస్సై అనుసరించిన విధానాల వల్లే మా కుమారుడు ఆత్మహత్య చేసుకున్నాడని కుటుంబ సభ్యులు ఆరోపించారు. మేమిచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్‌చేశారు. పోలీసులు కల్పించుకొని మీరు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి బాధ్యులపై చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

నేటి సమాజంలో యువత పాత్ర బలమైనది

- జిల్లా ప్రధాన న్యాయమూర్తి కే.మారుతి దేవి

నవతెలంగాణ-భువనగిరి



నేటి సమాజంలో యువత పాత్ర బలమైనదని వారు అన్నిటిలో రాణించినప్పుడే మన దేశ ప్రగతి ప్రపంచంలో కీర్తించబడుతుందని పేర్కొన్నారు. గురువారం భువనగిరిలో సిఎస్ఎన్ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నవంబర్ 9వ తేదీ జాతీయ న్యాయ సేవలు అధికార సంస్థ చట్టం అమల్లోకి వచ్చిన సందర్భంగా ఏర్పాటుచేసిన న్యాయవిజ్ఞాన సదస్సును ప్రారంభించి మాట్లాడారు. కళాశాల ఇంటర్మీడియట్ బాలుర, బాలిక విద్యార్థులచే స్టూడెంట్స్ లీగల్ లిటరసి క్లబ్ ను జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ అధ్యక్షులు, ప్రధాన జిల్లా న్యాయమూర్తి కె. మారుతి దేవి, సంస్థ కార్యదర్శి, ప్రధాన సీనియర్ సివిల్ జడ్జి కె మురళీమోహన్ లు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి కె. మారుతి దేవి మాట్లాడుతూ సాంకేతికా శాస్త్రం ఎంత ముఖ్యమో, రాజ్యాంగ పఠనం , చట్టాలు తెలుసుకోవటం ఎంతో అవసరమని తెలిపారు. దీనికై ఈ స్టూడెంట్స్ లీగల్ లిటరసీ క్లబ్ ఏర్పాటు చేసినట్టు తెలిపారు. సంస్థ కార్యదర్శి, ప్రధాన సీనియర్ సివిల్ జడ్జి కె. మురళి మోహన్ మాట్లాడుతూ ఇటీవల అప్పుడే పుట్టిన ఆడ శిశువును కుక్క నోటికి కరుచుకొని వీధుల్లో తిరగడం నేటి విజ్ఞాన ప్రగతి సాధించిన ప్రజా సమాజానికి పెను సవాల్ అని పేర్కొన్నారు. న్యాయవాదుల సంఘం అధ్యక్షులు నాగారం అంజయ్య, ఎజిపి కేశవరెడ్డి, న్యాయవాది రహీం మాట్లాడుతూ రాజ్యాంగం ప్రకారం నడుచుకోవటం విద్యార్థి దశ నుండే అలవరచుకోవాలని తెలిపారు. కట కళాశాల ప్రిన్సిపాల్ పాపిరెడ్డి మాట్లాడారు. ఈ కార్యాక్రమములో విద్యార్థులు, లెక్చరర్స్ పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిక

నవతెలంగాణ-భువనగిరిరూరల్

భువనగిరి మండలం బోల్లేపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మద్ది ముత్యం రెడ్డి కుంభం అనిల్ కుమార్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ లో చేరగా వారికి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు ఎంపీటీసీ గడ్డమీది చంద్రకళ-వీరాస్వామి, గ్రామ శాఖ అధ్యక్షులు ముక్కిడి బాలయ్య, 3 వ వార్డ్ మెంబర్ ముక్కిడి భాను, కనుకుంట్ల బాబురావు,గోద మల్లేష్ లు పాల్గొన్నారు.



ఆర్‌డీఆర్‌కే టికెట్

నవతెలంగాణ-సూర్యాపేట

కాంగ్రెస్ సూర్యాపేట ఎమ్మెల్యే అభ్యర్థిగా మాజీ మంత్రి రామిరెడ్డి దామోదర్‌రెడ్డికి గురువారం ఆ పార్టీ రాష్ట్ర అధిష్టానం టికెట్ కేటాయించింది.గత కొన్ని రోజులుగా పటేల్ రమేశ్‌రెడ్డి , రామిరెడ్డి దామోదర్‌రెడ్డిలు ఇరువురు తమకంటే తమకేనని అధిష్టానం టికెట్ కేటాయిస్తుందని చెప్పుకొచ్చారు. దీంతో ఆ పార్టీ క్యాడర్‌లో ఉత్కంఠ నెలకొంది. గురువారం పోటాపోటీగా ఇరువురు నామినేషన్లు దాఖలు చేశారు. పార్టీ అధిష్టానం రామిరెడ్డికే మొగ్గు చూపి టికెట్ కేటాయించడంతో ఇన్ని రోజులుగా నెలకొన్న ఉత్కంఠకు తెరపడింది. దీంతో పార్టీ శ్రేణులు హర్షం వ్యక్తం చేశాయి. నేటి నుండి రామిరెడ్డి దామోదర్‌రెడ్డి ప్రచారం ప్రారంభించి పార్టీ శ్రేణుల్లో జోష్ పెంచనున్నారు. కాగా ఓటర్లు ఏం తీర్పు ఇవ్వనున్నారో వేచి చూడాల్సిందే.అదేవిధంగా తుంగతుర్తి టికెట్ మందుల సామేల్‌కు కేటాయించారు.

ఎన్నికల విధులు బాధ్యతగా నిర్వర్తించాలి

మొదటిపేజీ తరువాయి...

మార్క్ చేయాలన్నారు.

నల్గొండ కలెక్టరేట్ : జిల్లాలో ఎన్నికల కోడ్ అమలు లోకి వచ్చిన తర్వాత పోలీస్,ఎక్సైజ్,ఇతర శాఖల ద్వారా ఇప్పటి వరకు నగదు,మద్యం,బంగారం,వెండి,డ్రగ్స్,ఇతర వస్తువులు 42 కోట్ల 86 లక్షల 93 వేల 443 రూ.లు మేర స్వాధీనం చేసుకున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి,జిల్లా కలెక్టర్ అర్.వి.కర్ణన్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లాలో వివిధ శాఖల ద్వారా ఎలక్ట్రానిక్ సీజర్ మేనేజ్ మెంట్ సిస్టం ద్వారా వివరాలు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు.3 కోట్ల 63 లక్షల 15 వేల 216 రూ.ల విలువ గల మద్యం,68 లక్షల 95 వేల డ్రగ్స్,27 కోట్ల ఒక లక్ష 35 వేల 625 రూ.లు బంగారు,వెండి,19 లక్షల 76 వేల 312 రూ.లు ఉచితాలు ,22,830 రూ.ల ఇతర వస్తువులు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.ప్రతి రోజు పోలీస్,ఎక్సైజ్, ఎఫ్ ఎస్ టి, ఎస్ ఎస్ టి, బృందాల ద్వారా తనిఖీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.జిల్లా గ్రీవెన్స్ కమిటీ ద్వారా స్వాధీనం చేసుకున్న నగదు,ఇతర వస్తువులకు సంబంధించి 221 కేసుల్లో పరిశీలించి 217 క్లియర్ చేసి 33 కోట్ల 74 లక్షల 53 వేల రూ.లు రిలీజ్ చేసినట్లు తెలిపారు.

మానవత్వం చాటుకున్న బీఎస్పీ అభ్యర్థి వట్టె జానయ్యయాదవ్

నవతెలంగాణ-సూర్యాపేట

రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తిని ఆస్పత్రికి తరలించి బీఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థి వట్టే జానయ్యయాదవ్ మానవత్వాన్ని చాటుకున్నారు.గురువారం తెల్లబండ కాలనీ సమీపంలో విజయవాడ హైదరాబాదు రహదారిపై 4 వ వార్డుకు చెందిన పల్లపు లింగరాజు ద్విచక్ర వాహనంపై వస్తు ఆటోని ఢీ కొట్టాడు. దీంతో తీవ్ర గాయాలై రోడ్డుపై పడి ఉన్నాడు. అదే సమయంలో జానయ్యయాదవ్ దూపాడు గ్రామంలో చర్చి ప్రార్థనలో పాల్గొని సూర్యాపేట పట్టణానికి తిరిగి వస్తుండ గా గాయాలైన వ్యక్తిని చూసి వాహనాలు ఆపి కిందికి దిగి సంఘటనకు గల కారణాలు అడిగి తెలుసుకున్నారు. తను ప్రయాణిస్తున్న వాహనంలో గాయపడిన వ్యక్తి ఎక్కిస్తుండగా 108 వాహనం రావడంతో చికిత్స నిమిత్తం ఏరియాస్పత్రికి తరలించారు.



జనసేన అభ్యర్థిగా మేకల సతీష్‌రెడ్డి

నవతెలంగాణ-కోదాడరూరల్



జనసేన పార్టీ కోదాడ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా మేకల సతీష్‌రెడ్డి గురువారం మొదటి సెట్ నామినేషన్ దాఖలు చేశారు.ఈ సందర్భంగా బీజేపీ,జనసేన పొత్తులో భాగంగా నియోజకవర్గంలో ఎమ్మెల్యే అభ్యర్థిగా జనసేనపార్టీకి చెందిన మేకల సతీష్‌రెడ్డికి అవకాశం కల్పించారు. పట్టణ పరిధిలోని ఫుడ్ ప్లాజా నుండి భారీ ర్యాలీతో రిటర్నింగ్ అధికారి కార్యాలయం వరకు రెండవ సెట్ నామినేషన్ దాఖలు చేయడానికి భారీ ర్యాలీ నిర్వహిస్తున్నట్టు తెలిపారు.ర్యాలీకి భారీఎత్తున విద్యావంతులు మహిళల పవన్‌కల్యాణ్ అభిమానులు, నాయకులు, కార్య కర్తలు పాల్గొనాలని కోరారు.

168 నామినేషన్లు దాఖలు

మొదటిపేజీ తరువాయి...

ఏఐఎఫ్‌బి నుండి పిల్లి రామరాజు యాదవ్, భారతీయ చైతన్య యువజన పార్టీ నుండి పగడాల బిక్షపతి, నవరంగ్ కాంగ్రెస్ నుండి తవిటి సంతోష, స్వతంత్ర అభ్యర్థులు మహమ్మద్ నసిర్, గూడపూరి సంజీవ, సయ్యద్ అఫ్రోజ్, పుల్లెంల శంకరయ్య, జనిగల రాములు, గుంటోజు వెంకటాచారి తదితరులు ఉన్నారు. నకిరేకల్‌కు సంబంధించి బీఆర్ఎస్ నుండి చిరుమర్తి లింగయ్య, కాంగ్రెస్ నుండి వేముల వీరేశం, ధర్మ సమాజ్ పార్టీ నుండి యాతాకుల వెంకన్న, స్వతంత్ర అభ్యర్థులు పనికిరా లోకేష్, కదిరే కిరణ్ కుమార్, పెరిక వెంకటేశ్వర్లు, కొమ్ము శోభారాణి తదితరులు ఉన్నారు.మిర్యాలగూడకు సంబంధించి బీఆర్ఎస్ నుండి నల్లమోతు భాస్కరరావు నాలుగు సెట్ల నామినేషన్లను వేశారు. కాంగ్రెస్ పార్టీ నుండి బత్తుల లక్ష్మారెడ్డి, బత్తుల మాధవి, బీఎస్పీ నుండి వజ్జగిరి పెద్ద అంజయ్య, ప్రజావాణి పార్టీ నుండి కోలా సైదులు, స్వతంత్ర అభ్యర్థులు సయ్యద్ ఫరూక్, సాపవత్ మధు, వడ్లమూడి మహేందర్, జిల్లా రవి, తదితరులు వేశారు. నాగార్జునసాగర్ కు సంబంధించి బీఆర్ఎస్ పార్టీ నుండి నోముల భగత్ కుమార్, కాంగ్రెస్ పార్టీ నుండి కుందూరు జయవీర్ రెడ్డి రెండు సెట్ల నామినేషన్లను వేశారు.బీజేపీ నుండి కంకణాల నివేదిత, ధర్మ సమాజ్ పార్టీ నుండి మామిడి సైదయ్య, ఆలియన్ షాప్ డెమోక్రటిక్ రీఫార్మ్స్ పార్టీ నుండి మాసున అనిత, యుగ తులసి పార్టీ నుండి నకరేకంటి అన్నపూర్ణ, స్వతంత్ర అభ్యర్థులుగా బాణావత్ బాలునాయక్, దేవల్ల సుబ్బారావు, వనం విజయ్ కుమార్, తదితరులు ఉన్నారు. దేవరకొండ నియోజకవర్గానికి సంబంధించి.. బిఆర్ఎస్ పార్టీ నుండి రమావత్ రవీంద్ర కుమార్, బీజేపీ నుండి కేతావత్ లాలు, నవరంగ్ కాంగ్రెస్ పార్టీ నుండి మూడవత్ సీతారాం, ధర్మసమాజ్ పార్టీ నుండి గుగులోతు రవి నాయక్, విద్యార్థుల రాజకీయ పార్టీ నుండి కేతవత్ బాబు రామ్, సోషలిస్ట్ పార్టీ నుండి కొర్ర లక్పతి, స్వతంత్ర అభ్యర్థి రమావత్ గోపాలకృష్ణ , తదితరులు ఉన్నారు.

మునుగోడు నియోజకవర్గానికి సంబంధించి.. బీఆర్ఎస్ నుండి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి, కాంగ్రెస్ నుండి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, సీపీఐ(ఎం) నుండి దోనూరి నర్సిరెడ్డి, బీజేపీ నుండి చెలమల కృష్ణారెడ్డి, ధర్మ సమాజ్ పార్టీ నుండి ఏర్పుల గాలయ్య, తెలంగాణ రాజ్యసమితి పార్టీ నుండి జింకల కృష్ణ, స్వతంత్ర అభ్యర్థులు మర్రి రామస్వామి, వంగాల వెంకటరెడ్డి, నూనె కోటి, చిలువేరు మల్లయ్య, నర్రి స్వామి, రాపోలు సత్యనారాయణ, పల్లెటి వినోద్ కుమార్,లింగాల శ్రీనివాస్, బూషిపాక వెంకటయ్య తదితరులు ఉన్నారు.

సూర్యాపేట జిల్లాలో 64 నామినేషన్లు

జిల్లాలోని నాలుగు నియోజకవర్గాలకు గురువారం జిల్లా వ్యాప్తంగా 64 నామినేషన్లు దాఖలయ్యాయి. సూర్యాపేట అసెంబ్లీ నియోజకవర్గం నుంచి ఒగ్గు వెంకన్న ఇండిపెండెంట్ గా రెండు నామినేషన్లు, బీఆర్ఎస్ నుండి గుంట కండ్ల జగదీశ్ రెడ్డి , కాంగ్రెస్ నుండి రామిరెడ్డి దామోదర్ రెడ్డి , బీజేపీ నుండి సంకినేని వెంకటేశ్వర రావు , ఇండిపెండెంట్‌గా బొల్లా కరుణాకర్, ధర్మసమాజ్‌పార్టీ నుండి చెరుకు కిరణ్ కుమార్ , మచ్చ వీరకుమారి , ఇండిపెండెంట్‌గా బండారు నాగరాజు , కాంగ్రెస్ నుండి పటేల్ రమేష్ రెడ్డి,కాంగ్రెస్ నుండి ముషం రవి కుమార్, ఇండిపెండెంట్‌గా కొత్తపల్లి రేణుక , బీఎస్పీ నుండి వట్టే జానయ్య్, ఇండిపెండెంట్ నారాయణ దాసు నర్సింహ చారి, వట్టే రేణుక నామినేషన్లు వేశారు. కోదాడ అసెంబ్లీ నియోజకవర్గం నుండి నలమాద పద్మావతి రెడ్డి కాంగ్రెస్ పార్టీ నుండి రెండు నామినేషన్లు, సుంకర లింగారెడ్డి ఇండిపెండెంట్ గా రెండు నామినేషన్లు, ఇనుగుర్తి వెంకట రమణ ఇండిపెండెంట, మేకల సతీష్ రెడ్డి జనసేన పార్టీ , ఏపూర్ సోమయ్య ఎంసీపీఐ , తండు ఉపేందర్ ఇండిపెండెంట్ నామినేషన్, గంగిరెడ్డి కోటి రెడ్డి ఇండిపెండెంట్ నా మినేషన్, మురళి కందుల ఇండిపెండెంట్ , సరసాని సుధాకర్ రెడ్డి ఇండిపెండెంట్ , షేక్ అబ్దుల్ మాలిక్ భారత చైతన్య యువజన పార్టీ , మట్టపల్లి సైదులు సీపీఐ(ఎం), , కొమ్ము రమేష్ ఇండిపెండెంట్ నామినేషన్, గుణగంటి సైదులు ఇండిపెండెంట్ నామినేషన్, పచ్చిపాల రామకృష్ణా యాదవ్ ఇండిపెండెంట్ నామినేషన్, మల్లెబోయిన ఆంజనేయులు అల్ ఇండియా పార్వర్డ్ బ్లాక్ నుండి నామినేషన్ దాఖలు చేసారని మొత్తం 17 నామినేషన్లు వేశారు. హుజూర్ నగర్ నియోజకవర్గం నుండి బీర్ఎస్ నుండి శానం పూడి రెండు నామినేషన్ లు, కర్నాటి వెంకటేశ్వర రెడ్డి ఇండిపెండెంట్, ఎంసీపీఐయూ వస్కుల సైదమ్మ్, కాంగ్రెస్ నుండి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి రెండు నామినేషన్లు, కిషోర్ కుమార్ చిలక కాంగ్రెస్ పార్టీ నామినేషన్, పిల్లుట్ల రఘు ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ నుండి నామినేషన్, బీఎస్పీ రాపోలు నవీన్ కుమార్ రెండు నామినేషన్లు, చికూరి లీలావతి ఇండిపెండెంట్ నామినేషన్, ఆరేండ్ల జ్యోతి ధర్మ సమాజ్ పార్టీ నామినేషన్, పినాని సంపత్ కుమార్ ఇండిపెండెంట్ నామినేషన్, లావణ్య పిల్లల మర్రి పిరమిడ్ పార్టీ ఆఫ్ ఇండియా నామినేషన్, సాంబ శివా గౌడ్ యుగ తులసి పార్టీ నామినేషన్ దాఖలు చేశారు. తుంగతుర్తి నియోజకవర్గం నుండి బీఆర్ఎస్ కిషోర్ కుమార్ ఒండు నామినేషన్లు, కడియం సుహాసిని ఇండియా ప్రజా బంధు, బీజేపీ కడియం రామచంద్రయ్య, దాసరి బాల స్వామి ధర్మ సమాజ్ పార్టీ , భాషాపంగు భాస్కర్ కాంగ్రెస్, ఇండిపెండెంట్ గా రెండు నామినేషన్లు, కొండేటి మల్లయ్య కాంగ్రెస్ పార్టీ నుండి నామినేషన్, నరసింహా సిరిపంగి బహుజన రిపబ్లిక్ సోషలిస్ట్ పార్టీ నామినేషన్, ఉడుగు సిద్దార్థ ఇండిపెండెన్ నామినేషన్, మోత్కుపల్లి నర్సింహులు కాంగ్రెస్ పార్టీ నుండి నామినేషన్, గొల్ల కిరణ్ కుమార్ తెలంగాణ రిపబ్లికన్ పార్టీ నామినేషన్, రవి వడ్డేపల్లి కాంగ్రెస్ పార్టీ నుండి రెండు నామినేషన్లు , అరవింద్ కుమార్ సిరిపంగి ఇండిపెండెంట్ నామినేషన్, కాంగ్రెస్ నుండి మందుల సామేలు నామినేషన్, యాతుకుల శేఖర్ ఇండిపెండెంట్ నామినేషన్ దాఖలు చేశారు.

యాదాద్రి భువనగిరి జిల్లాలో 17నామినేషన్లు

యాదాద్రి భువనగిరి జిల్లాలో భువనగిరి నియోజకవర్గంలో ఆలేరు నియోజకవర్గంలో 9 నామినేషన్లు దాఖలయ్యాయి. గురువారం భువనగిరిలో బీఆర్ఎస్, సీపీఐ(ఎం), కాంగ్రెస్ తో పాటు వివిధ పార్టీలు, స్వతంత్ర అభ్యర్థులు ఏడు నామినేషన్లు దాఖలు చేశారు. పైళ్ల శేఖర్ రెడ్డి బీఆర్ఎస్ మూడవ సెట్టు, దేవరకొండ నరసింహ చారి స్వతంత్ర కొండమడుగు నరసింహ సీపీఐ(ఎం), మద్దూరి మాధవరెడ్డి స్వతంత్ర, కుంభం అనిల్ కుమార్ రెడ్డి కాంగ్రెస్ రెండవ సెట్టు, అవిశెట్టి పాండు రెండవ సెట్టు, పైళ్ల శేఖర్ రెడ్డి నాలుగో సెట్టు నామినేషన్లను భువనగిరి ఎన్నికల అధికారికి గురువారం అందజేశారు. ఆలేరు నియోజకవర్గంలో 9 నామినేషన్లు ఆలేరు నియోజకవర్గం లో గురువారం 9 నామినేషన్లు అభ్యర్థులు దాఖలు చేశారు. గడ్డమీది శ్రావణి (అలియాన్ డెమోక్రటిక్ పార్టీ) దిరావత్ గోపీనాయక్ (స్వతంత్ర), బీర్ల ఐలయ్య మూడవ సెట్ (కాంగ్రెస్), బీర్ల అనిత రెండవ సెట్ (కాంగ్రెస్), కొత్త కిష్టయ్య (నవరంగా కాంగ్రెస్ పార్టీ), భూక్య గణేష్ (స్వతంత్ర) పాలడుగు ఉపేంద్ర రెండవ సెట్ (స్వతంత్ర),రమేష్ రెండవ సెట్టు బహుజన ముక్తి పార్టీ నుంచి నామినేషన్ దాఖలు చేశారు

నేడే చివరి రోజు

మొదటిపేజీ తరువాయి...

బీఆర్ఎస్ , కాంగ్రెస్, బీజేపీ పార్టీలు జన సమీకరణకు పెద్ద ఎత్తున డబ్బులు ఖర్చు చేశారు మీటింగ్ కు వచ్చినందుకు ఒక్కొక్కరికి 200 నుంచి 500 వరకు చెల్లించి జనాలను సమీకరించారు. ప్రధాన పార్టీ అభ్యర్థులు ఒకేరోజు నామినేషన్ వేయడం వల్ల జనాలు కండువాలు మార్చుకొని అన్ని పార్టీల అభ్యర్థుల నామినేషన్లకు హాజరైనారు. వేలాది మందితో ప్రధాన పార్టీల అభ్యర్థులు నామినేషన్లు అట్టహాసంగా వేశారు. దీంతో నియోజవర్గ కేంద్రాలు రంగురంగులతో అన్ని పార్టీల జెండాలతో కిక్కిరిసిపోయాయి.

ప్రజాసమస్యల పోరాటసారథులు కమ్యూనిస్టులే

- సీపీఐ(ఎం) అభ్యర్థులను ఓట్లు వేసి గెలిపించండి
- ప్రజల ఆదరణ మాకు ఆయుధాలు
- ఆ పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు

నవతెలంగాణ-భువనగిరి

ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం చేసే సారధులు కమ్యూనిస్టులేనని వారిని ప్రజలు ఆదరించి రానున్న అసెంబ్లీ ఎన్నికలలో సీపీఐ(ఎం)భువనగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కొండమడుగు నరసింహను



గెలిపించాలని ఆ పార్టీ కేంద్రీ కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు విజ్ఞప్తి చేశారు. గురువారం యాదాద్రిభువనగిరి జిల్లా కేంద్రంలో మార్కెట్ యార్డ్ నుండి పాత బస్టాండ్ మీదుగా అంబేద్కర్ చౌరస్తా, బాబు జగ్జీవన్ రావు చౌరస్తా, జగదేపూర్ చౌరస్తా మీదుగా స్థానిక సుందరయ్య కార్యాలయం వరకు సీపీఐ(ఎం) శ్రేణులు ఎర్రజెండా చేత పట్టుకొని నినాదాలు చేస్తూ, డప్పు వాయిద్యాలతో ప్రదర్శన నిర్వహించారు. అంతకు ఆర్డీఓ కార్యాలయంలో కొండమడుగు నర్సింహ నామినేషన్ దాఖలు చేశారు.రం పార్టీ కార్యాలయంలో సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యురాలు బట్టుపల్లి అనురాధ అధ్యక్షతన సభ నిర్వహించారు.ఈ సందర్భంగా చెరుపల్లి సీతారాములు మాట్లాడుతూ తెలంగాణ సాయుధ రైతాంగ విప్లవ పోరాటానికి పురిటిగడ్డ భువనగిరి అని పేర్కొన్నారు. ఆ చరిత్రను పునరావతం చేసే విధంగా ప్రతి కమ్యూనిస్టు కార్యకర్త కమ్యూనిస్టు అభ్యర్థుల గెలుపు కోసం కషి చేయాలని కోరారు. రానున్న ఎన్నికలలో కమ్యూనిస్టుల బలము నిరూపించుకునే సమయం ఆసన్నమైనదన్నారు. కమ్యూనిస్టుల మనోభావాలను దెబ్బ తినే విధంగా ప్రసంగాలు ఇస్తున్న పార్టీలకు బుద్ధి చెప్పేందుకు కమ్యూనిస్టులు నడుము బిగించి పోరాడిన అవసరం ఉందన్నారు. ప్రజలు కమ్యూనిస్టులపై చూపుతున్న ఆదరణ ఆయుధంగా అనేక పోరాటాలు సాధించి విజయం సాధించామన్నారు. తెలంగాణ సాయుధ పోరాట అమరవీరుల వారసత్వంతో పనిచేస్తున్న కమ్యూనిస్టులకు ఈ ఎన్నికలలో ఓట్లు వేసి సహకరించాలని కోరారు. సీపీఐ(ఎం) భువనగిరి అభ్యర్థి కొండమడుగు నరసింహ కు ప్రజలు ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.ఆ పార్టీ జిల్లా కార్యదర్శి ఎండి.జహంగీర్ మాట్లాడుతూ ప్రజల గొంతుకైన కమ్యూనిస్టులను ఈ ఎన్నికలలో గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ప్రజా సమస్యలపై రాజీలేని పోరాటాలు నిర్వహిస్తున్నామని అందరివాడిగా కొండమడుగు పనిచేస్తున్నారని చెప్పారు. ప్రజలు ఆలోచించి ఓటు వేసి భవిష్యత్తును కాపాడుకోవాలని కోరారు.

నియోజకవర్గంలో కాంట్రాక్టు పాలన జరుగుతుంది
సీపీఐ(ఎం) అభ్యర్థి కొండమడుగు నరసింహ

భువనగిరి నియోజకవర్గంలో ప్రజా నాయకుల పాలన సాగడం లేదని కాంట్రాక్టులు భూదందాల పాలన కొనసాగుతుందని సీపీఐ(ఎం) ఎమ్మెల్యే అభ్యర్థి కొండమడుగు నరసింహ విమర్శించారు. టిఆర్ఎస్ అభ్యర్థి పైళ్ల శేఖర్ రెడ్డి కాంగ్రెస్ అభ్యర్థి అనిల్ కుమార్ రెడ్డి ఇద్దరు బెంగళూరు బ్రదర్స్ గా పేరు గడించారన్నారు. ఇక్కడ కొట్లాడుతున్నట్టు చేస్తూ అక్కడ వ్యాపారాలు చేసుకునే స్నేహితులన్నారు. ప్రజలను మోసం చేయడానికి వీరు రెండు పార్టీలలో చేరి భువనగిరి అభివద్ధి చేయకుండా అడ్డుకుంటున్నారని తెలిపారు. వీరిని కలవాలంటే హైదరాబాదుకే వెళ్లాలన్నారు. ఆ పార్టీలకు కార్యాలయాలు కూడా లేవన్నారు. సీపీఐ(ఎం) అభ్యర్థిగా ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉంటానని తెలిపారు. జిల్లా కేంద్రంలో ఉన్న పార్టీ ఆఫీసులో ప్రజలకు అందుబాటులో ఉంటానని తెలిపారు. యువతకు ఉపాధి కల్పన లక్ష్యంగా రాబోయే పోరాటాలు ఉంటాయని ప్రజలు ఆశీర్వదించాలని సేవకుడిగా పని చేస్తానని



పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరు బాలరాజు, మంగ నరసింహ, కల్లూరు మల్లేశం, దాసరి పాండులు జిల్లా కమిటీ సభ్యులు మాయ కష్ణ, దయ్యాల నరసింహ, సూరుపంగ స్వామి, మద్దెల రాజయ్య, బోలగాని జయరాములు, గూడూరు అంజిరెడ్డి, గడ్డం వెంకటేష్, వనం రాజు, కళ్లెం సుదర్శన్ రెడ్డి, రాసాల వెంకటేష్, బర్ల వెంకటేష్, గంధ మల్ల మాతయ్య, బందెల ఎల్లయ్య, ఆరే విజయ్ కుమార్, కొండ అశోక్ , మంచాల మధు, అన్నం పట్ల కష్ణ, వడ్డెబోయిన వెంకటేష్ పాల్గొన్నారు.

మరోసారి ఆశీర్వదించి అవకాశం కల్పించండి



- బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి గాదరికిశోర్‌కుమార్

నవతెలంగాణ-తుంగతుర్తి

తుంగతుర్తి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశానని.. మరోసారి ప్రజలు ఆశీర్వదించి గెలిపిస్తే జిల్లాలోనే నియోజకవర్గాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతానని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ గాదరి కిశోర్‌కుమార్ అన్నారు.గురువారం అర్వపల్లి మండలంలోనీ యోగానంద లక్ష్మీ నర్సింహాస్వామి దేవాలయంలో బీఆర్ఎస్ సూర్యాపేట ఎమ్మెల్యే అభ్యర్థి జగదీశ్‌రెడ్డితో కలిసి ప్రత్యేకపూజలు నిర్వహించారు. అనంతరం తుంగతుర్తిలోని తహసీల్దార్ కార్యాలయంలో సాదాసీదాగా వెళ్లి తన నామినేషన్ పత్రాలను ఎన్నికల రిటర్నింగ్ అధికారి వెంకట్‌రెడ్డికి అందజేశారు.అనంతరం విలేకర్లతో మాట్లాడారు. తొమ్మిదిన్నరేండ్లుగా నియోజకవర్గాన్ని అభివృద్ధి చేశానని మరోసారి అవకాశం ఇచ్చి గెలిపించాలని కోరారు.తాను రైతుల శ్రేయస్సు కోసం కాళేశ్వరం జలాలను ఎస్సారెస్పీ కాలువలకు మరమ్మతులు చేయించి రెండు పంటలకు సరిపడా నీరిచ్చిన ఘనత తనకే దక్కుతుందన్నారు.తండాలను గ్రామపంచాయతీలుగా చేసిన ఘనత తమకే దక్కిందన్నారు. అనంతరం రామాలయం నుండి ఎస్సీ కాలనీ వరకు ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జెడ్పీ చైర్‌పర్సన్ నాయకురాళ్లు గుజ్జ దీపికా యుగంధర్‌రావు,తాటికొండ సీతయ్య, గుండగాని చంద్రశేఖర్, కొమ్మిడి ప్రభాకర్‌రెడ్డి, కల్లెట్లపల్లి ఉప్పలయ్య,జెడ్పీటీసీలు దూపటి అంజలిరవీందర్, దావుల వీరప్రసాద్‌యాదవ్, రైతుసమన్వయ సమితి జిల్లా అధ్యక్షులు ఎస్‌కె.రజాక్, ఎస్సీ,ఎస్టీ మానిటరింగ్ సెల్ జిల్లా కమిటీ సభ్యులు కందుకూరు లక్ష్మయ్య, సంకేపల్లి నరోత్తంరెడ్డి,మహేశ్వరం సందీప్ నేత, కందుకూరి బాబు, అడ్డబొట్టు చారి, తుంగతుర్తి ఎంపీపీ గుండగాని కవితా రాములుగౌడ్, గుండగానిఅంబయ్య తిరుమలగిరి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్ కొమ్మినేని స్రవంతి, తిరుమలగిరి మండల అధ్యక్షులు సంకేపల్లి రఘు నందన్‌రెడ్డి, కూరంమణి, భూరెడ్డి కళావతి, ఉమ్మడి జిల్లా డీసీసీబీ డైరెక్టర్ గుడిపాటి సైదులు పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) మిర్యాలగూడ ఎమ్మెల్యే అభ్యర్థి జూలకంటి రంగారెడ్డి నామినేషన్ దాఖలు



నవతెలంగాణ-మిర్యాలగూడ

మిర్యాలగూడలోని ఆర్డీఓ కార్యాలయంలో సీపీఐ(ఎం) మిర్యాలగూడ ఎమ్మెల్యే అభ్యర్థి జూలకంటి రంగారెడ్డి గురువారం మొదటి సెట్ నామినేషన్‌ను దాఖలు చేశారు. ఆయన వెంట పార్టీ జిల్లా నాయకులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రవినాయక్,నూకల జగదీశ్చంద్ర, జూలకంటి రంగారెడ్డి తనయుడు సుందర్‌రాంరెడ్డి ఉన్నారు.



సీపీఐ(ఎం) నల్లగొండ ఎమ్మెల్యే అభ్యర్థి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి నామినేషన్ దాఖలు

నల్లగొండలోని ఆర్డీఓ కార్యాలయంలో సీపీఐ(ఎం) నల్లగొండ ఎమ్మెల్యే అభ్యర్థి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి గురువారం మొదటి సెట్ నామినేషన్‌ను దాఖలు చేశారు.ఆయన వెంట పార్టీ జిల్లా కార్యదర్శివర్గసభ్యులు పాలడుగునాగార్జున, సయ్యద్‌హాషం, జిల్లా కమిటీ సభ్యులు పుచ్చకాయల నర్సిరెడ్డి, మండలకార్యదర్శి నలపరాజు సైదులు ఉన్నారు.

మతోన్మాద బీజేపీ, నియంతృత్వ బీఆర్ఎస్‌ను ఓడించండి



నవతెలంగాణ-చండూరు

మతోన్మాద బీజేపీ, నియంతృత్వ పాలన చేస్తున్న బిఆర్ఎస్ పార్టీలను ఓడించాలని సీపీఐ(ఎం) మునుగోడు నియోజకవర్గ అభ్యర్థి దోనూరి నర్సిరెడ్డి అన్నారు . గురువారం చండూరుమండలకేంద్రంలోని ఆర్డీఓ కార్యాలయంలో నామినేషన్ వేసి విలేకరులతో మాట్లాడారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం ప్రజలకు చెందాల్సిన ప్రకృతి సంపదను పెట్టుబడుదారులకు చౌక ధరల్లో కట్టబెట్టిందన్నారు. పెట్టుబడుదారులు యథేచ్ఛగా ధరలు అధికంగా పెంచి ప్రజల నడ్డి విరుస్తున్నారన్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో కమ్యూనిస్టులకు కంచుకోటగా పేరుగాంచిన నల్లగొండను ఎర్రగొండగా చెప్పుకునే విధంగా మహనీయులు చేసిన పోరాటాలను స్పూర్తిగా తీసుకొని వచ్చే ఎన్నికల్లో కమ్యూనిస్టుల బలం నిరూపించుకునే సమయం ఆసన్నమైందన్నారు. ఉమ్మడి నల్గొండ జిల్లాలో మళ్లీ ఎర్రజెండా రాజ్యం కోసం సీపీఐ(ఎం) ప్రకటించిన అభ్యర్థుల గెలుపు కోసం ప్రతి కమ్యూనిస్టు కార్యకర్త ప్రత్యర్థులకు దీటుగా గెలుపు కోసం కృషి చేయాలని కార్యకర్తలకు సూచించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎం) నల్లగొండ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బండ శ్రీశైలం,డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి ఆనగంటి వెంకటేశం,ఆ పార్టీ నాయకులు గుండు లింగస్వామి,జెనిగల నరసింహ,జేరిపోతుల ధనంజయ,చిట్టిమల్ల లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

జనరల్ అబ్జర్వర్‌ను మర్యాద పూర్వకంగా కలెక్టర్, ఎస్పీ

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

జిల్లాలో శాసనసభ ఎన్నికల నేపథ్యంలో కేంద్ర ఎన్నికల సంఘం హుజూర్‌నగర్, కోదాడ నియోజకవర్గాలకు జనరల్ అబ్జర్వర్‌గా నియమించిన డా.ఏ. కౌసిగన్ ఐఏఎస్‌ను స్థానిక వ్యవసాయ మార్కెట్ వసతి గృహంలో కలెక్టర్ , జిల్లా ఎన్నికల అధికారి ఎస్.వెంకట్రావ్,జిల్లా ఎస్పీ రాహుల్‌హెగ్డేబీకే గురువారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలు అందజేశారు.ఎన్నికల నేపథ్యంలో జిల్లాలోని నియోజక వర్గాల పూర్తి సమాచారాన్ని ఆయనకు వివరించారు.





సీపీఐ(ఎం) కోదాడ ఎమ్మెల్యే అభ్యర్థి మట్టిపల్లి సైదులు నామినేషన్ దాఖలు

నవతెలంగాణ-కోదాడరూరల్

సీపీఐ(ఎం) కోదాడ ఎమ్మెల్యే అభ్యర్థి మట్టిపెల్లి సైదులు గురువారం పట్టణంలోని రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో ఎన్నికల రిటర్నింగ్ అధికారి సూర్యనారాయణకు నామినేషన్ పత్రాలను గురువారం దాఖలు చేశారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు, జిల్లా కమిటీ సభ్యులు మిట్టగడుపుల ముత్యాలు, నాయకులు షేక్‌సైదా, వెలుగుమధు,చేగువేరా, తదితరులు పాల్గొన్నారు.

ఓటుహక్కుపై ప్రత్యేక తర్ఫీదు

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

జిల్లాలో అర్హులైన చెవిటి, మూగ,అంధులు ఓటుహక్కును సద్వినియోగం చేసుకునేలా ప్రత్యేక తర్ఫీదు ఇవ్వనున్నట్టు కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఎస్. వెంకట్రావ్ అన్నారు.గురువారం కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్‌హాల్‌లో చెవిటి, మూగ, అంధులు ఓటుహక్కు వినియోగంపై ఐసిడిఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడారు. జిల్లాలోని నాలుగు అసెంబ్లీ నియోజకవర్గంలోని ట్రైనర్స్‌కు అంధుల బ్రెయిలీ లిపి అలాగే వినికిడి లోపం గల వికలాంగ ఓటర్స్ అవగాహన కల్పించడం కోసం మాస్టర్ ట్రైనర్స్ మొగోమి, కె. శ్రీనివాస్‌లతో శిక్షణ ఇవ్వనైనదని తెలిపారు.సాక్షం ఈసీఐ ద్వారా వికలాంగులు ఎలక్షన్ కమిషన్ అందించే సేవలు , పోలింగ్ కేంద్రాల్లో వికలాంగుల కోసం ఏర్పాటు చేసిన సేవలు పొందొచ్చన్నారు.జిల్లాకు తెలుగు, ఇంగ్లీష్ భాషల్లో బ్రెయిలీ లిపిలో ఉన్న బ్యాలెట్ నమూనా పత్రం ఆధారంగా శిక్షణ కల్పిస్తామని తెలిపారు.జిల్లాలో అసెంబ్లీ నియోజకవర్గాల రీటర్నింగ్ అధికారులు పంపించిన ట్రైనర్స్‌కు అంధుల లిపి, సైన్ లాంగ్వేజ్ (సైగలతో) అంధులు అలాగే వినికిడలోపం గల ఓటర్లకు ఓటింగ్, ఈవీఎంపై బ్రెయిలీలిపిపై అవగాహన కల్పించారు. నియోకవర్గస్థాయిలో సూర్యాపేటలో ఈ నెల 14న, తుంగతుర్తి 15న,కోదాడ 16న,హుజూర్‌నగర్‌లో 17న నియోకవర్గస్థాయిలో అంధులు,వినికిడి లోపం గల వికలాంగులకు ఓటింగ్‌పై అవగాహనా సమావేశం ఏర్పాటు చేయాలని జిల్లా పీడబ్ల్యూడి నోడల్ అధికారిని కలెక్టర్ ఆదేశించారు.ఈ సమావేశంలో జిల్లా సంక్షేమ అధికారి జ్యోతిపద్మ,డీఈఓ అశోక్, జగతి కళాశాల ప్రిన్సిపాల్ మర్రి మొగోమి, స్కూల్ అసిస్టెంట్ కె.శ్రీనివాస్ పాల్గొన్నారు.



శ్రీ యోగానంద లక్ష్మీనర్సింహాస్వామి ఆలయంలో ..

జగదీశ్‌రెడ్డి, గాదరికిశోర్‌కుమార్ ప్రత్యేకపూజలు

నవతెలంగాణ-అర్వపల్లి

ఈనెల 30న జరగనున్న అసెంబ్లీ ఎన్నికలలో భాగంగా నామినేషన్ పురస్కరించుకొని మండలకేంద్రంలోని యోగానందలక్ష్మీనర్సింహాస్వామి ఆలయంలో మంత్రి జగదీశ్‌రెడ్డి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యరి గాదరి కిశోర్‌కుమార్ గురువారం ప్రత్యేకపూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి ఎమ్మెల్యేలకు ఘనస్వాగతం పలికారు. అసెంబ్లీ ఎన్నికలను పురస్కరించుకొని లక్ష్మీనర్సింహాస్వామి ఆలయంలో నామినేషన్ పత్రాలతో గాదరి పూజలు నిర్వహించారు.గతంలో రెండుసార్లు కూడా ఆలయం నుండి నామినేషన్‌పత్రాలకు పూజలు నిర్వహించి తుంగతుర్తిలో నామినేషన్ వేశారు.మూడోసారి కూడా బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా బరిలో ఉన్న గాదరి కిశోర్‌కుమార్ ఆలయంలో పూజలు నిర్వహించి పార్టీ నాయకులతో కలిసి నామినేషన్‌కు బయల్దేరారు.ప్రచార కార్యక్రమాన్ని కూడా ఆలయం నుండే ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ మన్నె రేణుక లక్ష్మీనర్సయ్యయాదవ్, జెడ్పీటీసీ దావుల వీరప్రసాద్‌యాదవ్,పార్టీ మండలఅధ్యక్షులు గుండగాని సోమేశ్‌గౌడ్,పీఏసీఎస్ చైర్మెన్ కుంట్లసురేందర్‌రెడ్డి, సర్పంచ్ బైరబోయిన సునీత రామలింగయ్య, నాగారం, తిరుమలగిరి, తుంగతుర్తి ఎంపీపీలు,జెడ్పీటీసీలు, ఎంపీటీసీలు, పార్టీ మండలాల అధ్యక్షులు, ముఖ్యనాయకులు పాల్గొన్నారు.

పథకాల పార్టీలను కాదు.. ప్రజల పార్టీని గెలిపించండి

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

పథకాల పేరుతో ప్రజలను మోసం చేస్తూ రోజు రోజుకు ప్రజలను దీనావస్థలోకి నెడుతూ, జీవన స్థితిగతులను దుర్భరంగా మారుస్తున్న పాలకవర్గ పార్టీలను ఓడించి ,అనునిత్యం ప్రజల పక్షాన నిలబడి పోరాటం చేస్తున్న సీపీఐ(ఎం.ఎల్) ప్రజాపంథా సూర్యాపేట నియోజకవర్గ ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్న ప్రజల మనిషి కొత్తపెల్లి రేణుకను గెలిపించాలని పిఓడబ్ల్యు రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు స్వరూప, శిరోమణి, సీపీఐ(ఎం.ఎల్) ప్రజా పంథా జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి శివ కుమార్ పిలుపు నిచ్చారు.గురువారం సీపీఐ(ఎం ఎల్) ప్రజాపంథా అభ్యర్థి కొత్తపల్లి రేణుక నామినేషన్ వేస్తున్న సందర్భంగా విక్రమ్ భవన్ నుండి ఆర్డీఓ ఆఫీస్ వరకు ర్యాలీగా బయల్దేరి నామినేషన్ వేశారు.కొత్తపల్లి రేణుక మాట్లాడుతూ తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో అభ్యర్థి కొత్తపల్లి రేణుక, పీడీఎస్‌యూ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎర్ర అఖిల్‌కుమార్,ఐఎఫ్‌టీయూ జిల్లా కార్యదర్శి భూక్యా రాంజీ,పార్టీ జిల్లా నాయకులు బాణాలవెంకటరెడ్డి, పేర్ల నాగయ్య, అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య జిల్లా కన్వీనర్ గొడ్డలి నర్సయ్య,పిఓడబ్ల్యూ జిల్లా అధ్యక్షులు చంద్రకళ,ఉపాధ్యక్షులు సూరం రేణుక, సహాయ కార్యదర్శి సంతోషిమాతా,కోశాధికారి జయమ్మపద్మ అనూష,రమణ,ఆటో యూనియన్ జిల్లా కన్వీనర్ వీరబాబు,సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

కడుపు నింపే కేసీఆర్‌ను గెలిపించండి

- బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కంచర్ల భూపాల్‌రెడ్డి

నవతెలంగాణ-నల్గొండకలెక్టరేట్

కమీషన్ల కోమటిరెడ్డి వెంకటరెడ్డిని కాకుండా.. కడుపు నింపే కేసీఆర్‌ను గెలిపించాలని బీఆర్ఎస్ నల్లగొండ ఎమ్మెల్యే అభ్యర్థి కంచర్ల భూపాల్ రెడ్డి అన్నారు. గురువారం వీటి కాలనీలోని వెంకటేశ్వర స్వామి దేవాలయం, అదేవిధంగా పానగల్‌లోని ఛాయాసోమేశ్వరాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం నల్లగొండ ఆర్డీవో కార్యాలయంలో నామినేషన్ దాఖలు చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఇప్పుడిప్పుడే నల్గొండ నవ నిర్మాణం జరుగుతుందని ఇప్పటికే 1300 కోట్ల అభివృద్ధి జరిగిందని ఇంకా 750 కోట్ల అభివృద్ధి జరుగుతున్న సమయంలో కోమటిరెడ్డి ఆ నిధులను మింగేందుకు వస్తున్నాడని ప్రజలంతా జాగ్రత్తగా ఉండాలని అన్నారు. ఏ ఆడబిడ్డకైనా పెండ్లి అయితే కనీసం కర్చీఫ్ అయినా ఇచ్చావా అని విమర్శించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి, ఎంపీపీ కరీం పాషా, జెడ్పిటిసి చిట్ల వెంకటేశం, రాష్ట్ర పార్టీ కార్యదర్శులు చాడ కిషన్ రెడ్డి, నిరంజన్ వలి,మార్కెట్ కమిటీ చైర్మన్ చీర పంకజ్ యాదవ్, బోయపల్లి కృష్ణారెడ్డి, చిట్యాల సింగిల్ విండో చైర్మన్ సుంకరి మల్లేష్ గౌడ్, రాష్ట్ర కార్పొరేషన్ మాజీ చైర్మన్ కటకం సత్తయ్య గౌడ్ , మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బొర్ర సుధాకర్, రెడ్ క్రాస్ సొసైటీ అధ్యక్షులు గోలిమా అమరేందర్ రెడ్డి, జేఏసీ అధ్యక్షులు జి. వెంకటేశ్వర్లు, సీనియర్ నాయకులు నేతి రఘుపతి, తిప్పర్తి మాజీ జెడ్పిటిసి తండు సైదులు గౌడ్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ అభిమన్యు శ్రీనివాస్, జెడ్పి కోఆప్షన్ సభ్యులు తీగల జాన్ శాస్త్రి, మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు కొండూరు సత్యనారాయణ, జమాల్‌ఖాద్రి రంజిత్ ఉద్యమ నాయకులు బక్క పిచ్చయ్య మాలే శరణ్య రెడ్డి పాల్గొన్నారు.



గులాబీ నేతకు రోజురోజుకూ పెరుగుతున్న ప్రజాదరణ

- అభివృద్ధి ధ్యేయంగా నిత్యం ప్రజలకు అందుబాటులో
- కాలేశ్వరం జలాలతో బీడుభూములు సస్యశ్యామలం

నవతెలంగాణ-తిరుమలగిరి

తుంగతుర్తి నియోజకవర్గంలో బీఆర్ఎస్ అభ్యర్థి గాదరి కిశోర్‌కుమార్ చేస్తున్న ప్రచారంలో రోజురోజుకు ప్రజాదరణ పెరిగిపోతుంది.ఆయనకు దీటుగా విపక్షాలు ఎదుర్కోలేకపోవడంతో ప్రచారం జోరందు కుంటుంది.నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో అడుగడుగున అభిమానులు, పార్టీ కార్యకర్తలు, కోలాటాలు, ర్యాలీలతో, మంగళహారతులతో, గజమాలతో హారతులు పడుతూ జేజేలు కొడుతున్నారు.నియోజకవర్గంలో 2014లో తాను విజయం సాధించిన దగ్గర నుండి 2023 వరకు ప్రజల మధ్య ఉంటూ ప్రజల కష్టసుఖాలు తెలుసుకుంటూ నేనున్నానంటూ ప్రజలకు భరోసా ఇస్తున్నారు.కార్యకర్తల పిలుపుమేరకు ఎక్కడ వివాహాలు జరిగిన హాజరవుతూ ప్రజల మధ్య తిరుగుతున్నారు. ఎవరు చనిపోయిన అక్కడికి చేరుకొని వారిని ఓదార్చుతూ, నియోజకవర్గంలో ఎందరో పేదలకు ఆర్థికసాయం చేయడమే కాకుండా ఎన్నో దేవాలయాలకు భారీ విరాళాలు సైతం ప్రకటించారు.చిన్నాపెద్దా అనే తేడా లేకుండా ప్రజలందర్ని కలుపుకుపోతూ ప్రజారంజక పాలన సాగిస్తున్నారు. నియోజకవర్గంలో రెండుసార్లు ఎమ్మెల్యేగా ఉండి ప్రజా సంక్షేమపథకాలను ప్రజలకు అందిస్తూ ప్రతి ఇంటికి మిషన్ భగీరథ తాగునీరు అందించడంతో పాటు ఈ ప్రాంత రైతాంగానికి గోదావరిజలాలు రప్పించి రెండు పంటలు పండే విధంగా కృషి చేసిన చరిత్ర గాదరిది.దీంతో నియోజకవర్గంలోని పల్లెల్లో పచ్చని పొలాలు దాన్యపు రాశులతో కలకలాడుతున్నాయి.దళితబంధు పథకం కింద నియోజకవర్గంలోని తిరుమలిగిరి మండలాన్ని పైలట్ ప్రాజెక్టుగా ఎంపిక చేయడంతో పాటు ఆ మండలంలో ఉన్న సుమారు 2800 దళిత కుటుంబాలకు రూ.10 లక్షల సాయం చేసిన ఘనత ఆయనకు ఉంది.నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ నియోజకవర్గంలో హత్యలు,కక్షలకు తావులేకుండా చేసి ప్రజలు ప్రశాంతంగా జీవించే విధంగా ముందుకు పోతూ ప్రజల మనిషిగా గుర్తింపు పొందారు. ప్రచారంలో భాగంగా ప్రతిరోజు ఒక మండలంలో ఆరు నుండి పది గ్రామాల్లో ప్రచారం నిర్వహిస్తూ ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ గ్రామాల్లో చూసిన అభివృద్ధిని ప్రజలకు వివరిస్తూ మొత్తం ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు అర్థవంతం అయ్యే విధంగా వివరిస్తూ ముందుకు సాగుతున్నారు.60 ఏండ్లుగా అణిచివేస్తున్న కాంగ్రెస్ వైపు ఉంటారా? 9 ఏండ్లలో కేసీఆర్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి వైపు ఉంటారా? ఆలోచించుకొని ఓటు వేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నారు.కాంగ్రెస్ అధికారంలోకి వస్తే మూడు గంటల కరెంటు ఇస్తానని చెప్తున్నారని మూడు గంటల కరెంటు ఇచ్చే కాంగ్రెస్ కావాలా ? 24 గంటలు కరెంటు ఇచ్చే కేసీఆర్ ప్రభుత్వం కావాలా?అని ఓటర్లను అడుగుతున్నారు. నియోజకవర్గంలో 50,000 మందికి పైగా ఆసరా పెన్షన్లు 95,000 మందికి పైగా రైతుబీమా, రైతుబంధు, ఆసరా పెన్షన్లు, కేసీఆర్ కిట్టు 24 గంటల కరెంటు ప్రతి గ్రామంలో సీసీరోడ్లు, శ్మశానవాటికలు, హరితహారం తదితర కార్యక్రమాలను అభివృద్ధి పరిచారు.ప్రజలందరి ఆశీర్వాదంతో రాష్ట్రంలో కేసీఆర్ ప్రభుత్వం వస్తే మేనిఫెస్టోలో పొందుపరిచిన పథకాలు తెల్ల రేషన్ కార్డుదారులకు అన్నపూర్ణ పథకం కింద సన్న బియ్యం, కేసీఆర్ బీమా 5 లక్షలు, 400 రూపాయలకే గ్యాస్ సిలిండర్, సౌభాగ్యలక్ష్మి పథకం 3000, కెసిఆర్ ఆరోగ్యరక్ష 15 లక్షలు, రైతుబంధుసాయం కింద రూ.16,000, వికలాంగుల పెన్షన్ రూ.6016, మహిళా సమాఖ్యలకు సొంత భవనాలు, అగ్రవర్ణ పేదలకు రెసిడెన్షియల్ స్కూళ్లు, అసైన్డ్ భూములపై ఆంక్షలు ఎత్తివేత, గృహలక్ష్మీ, బీసీబంధు, దళిత బంధు తదితర సంక్షేమ కార్యక్రమాలకు అర్హులైన వారందరికీ అందే విధంగా కృషి చేస్తారు. రైతుబంధు పథకం రెట్టింపు చేయడంతో పాటు ఆసరా పెన్షన్లు రూ.4 వేలకు పైగా పెంచుతామన్నారు. నియోజకవర్గంలో పేరున్న కాంగ్రెస్ నాయకులు ఉన్నప్పటికీ నియోజకవర్గ అభివృద్ధి కోసం పాటుపడలేదని, ప్రస్తుత ఎన్నికల ముందు మాత్రమే కాంగ్రెస్ నాయకులు గ్రామాల్లోకి వస్తున్నారని వారు చేసిన అభివృద్ధేమీ లేదన్న చర్చ సాగుతుంది. ప్రచారంలో ప్రజలు ఊహించిన దాని కంటే ఎక్కువ మొత్తంలో ప్రజలు గాదరి సభకు హాజరవుతూ జేజేలు పలుకుతున్నారు.నిత్యం వివిధ పార్టీల నుండి గాదరి చేస్తున్న అభివృద్ధిని చూసి అన్ని పార్టీల నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్‌లో పెద్దఎత్తున చేరుతున్న పరిస్థితి ఉంది.నియోజకవర్గంలో ఇప్పటికే గాదరిని గెలిపించాలని ప్రతి గ్రామంలో బూత్ కమిటీ సభ్యులు పెద్దఎత్తున కృషి చేస్తూ గ్రామాలకు వస్తున్న ప్రచార వాహనాలను ఆదరిస్తున్నారు.ప్రతిపక్షాలకు అందనంత దూరంలో కారు స్పీడ్ పెరిగి జనంలోకి దూసుకుపోతుంది.ఏది ఏమైనా నియోజకవర్గంలో అమలవుతున్న సంక్షేమ పథకాలతో ఆరు దశాబ్దల కాలంలో చేయలేని అభివృద్ధిని కేవలం దశాబ్ద కాలంలోనే చేసి చూపించి సస్యశ్యామలం చేసి దమ్మున్న నాయకుడు గాదరి కిశోర్‌కుమార్ అని పలువురు చర్చించుకుంటున్నారు.అభివృద్ధిని ప్రజలు గుర్తించి మరోసారి ప్రజలు ఆశీర్వదించి గెలిపిస్తే నియోజకవర్గం మరింత ముందుకెళ్తుందని నియోజకవర్గంలో బహిరంగంగానే చర్చ జరుగుతుంది.





రావమ్మ మృతి బాధాకరం

నవతెలంగాణ-చింతపల్లి

బీఆర్ఎస్ బట్టుగూడెం గ్రామశాఖ అధ్యక్షుడు దూపాటి మట్టం రాజు మాతృమూర్తి దూపాటి రావమ్మ మృతి బాధాకరమని బీఆర్ఎస్ నల్లగొండ జిల్లా అధ్యక్షుడు దేవరకొండ శాసనసభ్యులు రామావత్ రవీంద్ర కుమార్ అన్నారు. గురువారం రవీంద్ర కుమార్ రావమ్మ పార్థివ దేహానికి పూలమాలవేసి ఆమె కుటుంబానికి సంతాపం తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ దండేటికర్ లలితా మోహన్, బిఆర్ఎస్ నాయకులు దండేటికర్ విజయ ప్రసాద్, ఆరెకంటి జంగయ్య, రేణికుంట్ల వెంకటయ్య, ఆరెకంటి రాధాకృష్ణ, బిచ్చ నాయక్, నిమ్మ వీరయ్య, రాములు, శంకరయ్య, ఆరెకంటి మురళి, ఏర్పుల జంగయ్య, నిమ్మ చంద్రయ్య, శ్రీను, విజయ్ కుమార్, చిన్న, నరసింహ, హమీద్, వీరేశ్, సంజీవ, జానీ తదితరులు పాల్గొన్నారు.

పద్మావతి వైన్స్ సీజ్

నవతెలంగాణ-మర్రిగూడ

మండలకేంద్రంలోని పద్మావతి వైన్స్‌ను బుధవారం రాత్రి నాంపల్లి ఎక్సైజ్ ఎస్సై వీరేశం ఆధ్వర్యంలో సీజ్ చేసినట్టు అధికారులు తెలిపారు. గతంలో రెండు విడతలుగా దాడులు నిర్వహించి జరిమాన విధించినా మార్పు లేకపోవటం, వైన్స్ టెండర్ మొదలుకొని నేటి వరకు నిరంతరం ఆరోపణలు వస్తుండడంతో సీజ్ చేసినట్టు అధికారులు తెలిపారు.

భారత విప్లవోద్యమ నేత చంద్ర పుల్లారెడ్డికి విప్లవ జోహార్లు

నవతెలంగాణ-కోదాడరూరల్

పట్టణంలోని లాల్‌బంగ్లాలో సీపీఐఎంఎల్ న్యూ డెమోక్రసీ ఆధ్వర్యంలో చంద్రపుల్లారెడ్డి 39వ వర్థంతి సందర్భంగా గురువారం ఆయన చిత్రపటానికి అఖిల భారత రైతు కూలీ సంఘం రాష్ట్ర అధ్యక్షులు వి కోటేశ్వరరావు పూలమాలలేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో అరుణోదయ జిల్లా అధ్యక్షులు ఉదయగిరి, ఐఎఫ్‌టీయూ జిల్లా సహాయ కార్యదర్శి వి.నర్సింహారావు, రైతుకూలీసంఘం నాయకులు అలుగుబెల్లి సత్యనారాయణరెడ్డి, కీసర మురళి, విజయ్, కొండయ్య,మైసయ్య, రామారావు, నర్సింహారావు పాల్గొన్నారు.

నేడు మల్లులక్ష్మీ నామినేషన్ కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

నవతెలంగాణ-నేరేడుచర్ల

సీపీఐ(ఎం) హుజూర్‌నగర్ ఎమ్మెల్యే అభ్యర్థి మల్లు లక్ష్మీ శుక్రవారం దాఖలు చేసే నామినేషన్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు మర్రి నాగేశ్వర్ రావు కోరారు.గురువారం మండలంలోని పెంచికల్‌దిన్న గ్రామంలో నిర్వహించిన ఆ పార్టీ శాఖా సమావేశంలో ఆయన మాట్లాడారు.చట్టసభల్లో కమ్యూనిస్టుల ప్రాతినిధ్యం ఉండాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ గ్రామ కార్యదర్శి అలవాల శ్రీధర్, మండల నాయకులు, గ్రామపెద్దలు నందమూరి బాబురావు, సుంకరివెంకటేశ్వరరావు, అరిబండి ప్రసాద్, మర్రి వెంకటి,పాలకూరిరావులమ్మ, బొప్పన. రాణమ్మ,సైదమ్మ తదితరులు పాల్గొన్నారు.



గౌడసంఘం అధ్యక్షునిగా శీలం నారాయణఎన్నిక

నవతెలంగాణ-నూతనకల్


మండలపరిధిలోని ఎర్రపహాడ్ గ్రామంలో గౌడసంఘం అధ్యక్షునిగా శీలం నారాయణను గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్టు ఆ సంఘం డివిజన్ కార్యదర్శి జలగం యోగానందం తెలిపారు. గ్రామ శాఖ ఉపాధ్యక్షుడిగా అనంతుల వెంకన్న, కార్యదర్శిగా గుండగాని మల్లయ్య, కార్యవర్గ సభ్యులుగా అనంతుల సతీష్, భజన వెంకన్న, గుండ గాని వెంకన్న, మద్దెల శ్రీశైలం, లింగాల మల్లేష్, పొదిల రమేశ్‌ను ఎన్నుకున్నట్టు తెలిపారు.ఈ కార్యక్రమంలో నాయకులు లింగాల రామచంద్రయ్య,వెంకన్న, సత్తయ్య,సీతారాములు,గుర్రంయాదగిరిగౌడ్,చిర్ర శ్రీనాథ్‌గౌడ్, నాగలింగం,రాములు,లింగయ్య,గుర్రం మల్లయ్య,అంజి,ఏక స్వామి తదితరులు పాల్గొన్నారు.

కండువా మార్చుకుంటున్న అసంతృప్తులు

పుంజుకుంటున్న కాంగ్రెస్

నాయకత్వ లోపమే పార్టీకి నష్టం భువనగిరి ఖిల్లా పై కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయం

తెలంగాణ భూదాన్ పోచంపల్లి ఎడ్ల తిరుమలరెడ్డి



రాజకీయ సమీకరణాలు వేగంగా మారుతున్నాయి ఎన్నికలు దగ్గర పడుతున్న కొద్ది రాజకీయం వేడెక్కింది ప్రధానంగా గులాబీ కి కంచుకోటగా మారిన భువనగిరి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ బీటలు వేస్తుంది జిల్లాలో పై చేయి సాధించాలని వ్యవహారాలతో ముందుకెళుతుంది కాంగ్రెస్ పెరుగుతున్న ఆదరణ తో అధికార బీఆర్ఎస్ పార్టీలో ఉన్న అసంతృప్తులు కాంగ్రెస్ కండువా కప్పుకుంటున్నారు గులాబీ పార్టీకి చెందిన ముఖ్య నేతలే పార్టీని వీధి హస్తం గూటికి చేరడంతో అధికార బీఆర్ఎస్ నేతలలో అలజడ మొదలైంది జరగబోయే అసెంబ్లీ ఎన్నికలు మెజార్టీ స్థానాలకు గెలుపొంది హస్తం గతం అయ్యే అవకాశం కనిపిస్తుంది తెలంగాణలో రాజకీయం మారుతున్న సంకేతాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి కర్ణాటక ఫలితాల తరువాత ఇక్కడ మార్పు మొదలైంది కర్ణాటకలో కాంగ్రెస్లో భారీ విజయం సాధించడంతో రాష్ట్ర పరిస్థితులతో పాటు బోనగిరి నియోజకవర్గ పరిస్థితి మారిపోయింది అధికార కెసిఆర్ ప్రభుత్వాన్ని బలంగా ఢీకొనే పార్టీ కాంగ్రెస్ పార్టీని అని విశ్లేషణలు జోరందుకున్నాయి ఎలాగైనా పార్టీని అధికారంలోకి తేవాలన్న తలంపుతో బెశ జాలను పక్కన పెట్టి పార్టీ వీధిన వాళ్లంతా తిరిగి రావాలని పార్టీలో చేరడం కాంగ్రెస్ పార్టీకి జోష్ నింపారు గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు పరచకపోవడం నిరుద్యోగ భృతి డబుల్ బెడ్ రూమ్ మూడెకరాల భూమి ఇళ్ల స్థలాలు పేదలను పెంచుకోవడంలో విఫలమయ్యారని ఆరోపణాలు వినిపిస్తున్నాయి

గులాబీ మాయంగా ఉన్న పోచంపల్లి పార్టీ రోజురోజుకు బలహీన పడుతుంది ప్రధానంగా నాయకత్వ లోపము.పార్టీలో ఉన్న వ్యతిరేకత ఆ పార్టీకి నష్టం చేకూరుస్తుంది దీని అవకాశంగా తీసుకున్న కాంగ్రెస్ పార్టీ అసంతృప్తులను కాంగ్రెస్ పార్టీలోకి చేర్చుకొని మరింతగా బలపడుతుంది రాష్ట్రవ్యాప్తంగా కేసీఆర్ పై ఉన్న వ్యతిరేకత కాంగ్రెస్ కు కలిసి వస్తుందని కెసిఆర్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయకపోవడం ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరు స్థానిక ఎమ్మెల్యే పైల శేఖర్ రెడ్డి పార్టీ కార్యకర్తలను ప్రజలను పట్టించుకోకపోవడం మండల నాయకత్వం సరిగ్గా లేకపోవడం పార్టీలో అసంతృప్తి సెగలు అలుముకున్నాయి ఎంపీపీ స్వగ్రామమైన పెద్దగూడెం బిఆర్ఎస్ పార్టీని వీడికాంగ్రెస్ పార్టీలో మాజీ సర్పంచులు సింగల్ విండో చైర్మన్లు ఉపసర్పంచ్లు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అనిల్ కుమార్ రెడ్డి సమక్షంలో పార్టీలో చేరారు భువనగిరి కంచు కోటగా ఉన్న.టిడిపి ఎలిమినేటి మాధవరెడ్డి ఉమా మాధవరెడ్డి పాతినిధ్యంవహించారు తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన 2014 /2018సంవత్సరంలో జరిగిన ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీ నుండి పైల శేఖర్ రెడ్డి. విజయం సాధించారు సుమారు 40 సంవత్సరాల నుండి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి విజయం సాధించకపోవడం. భువనగిరి నియోజకవర్గంలో 10 ఏళ్లుగా వలిగొండ మండలంలో 20 ఏళ్లుగా ప్రజాసేవ కార్యక్రమంలో ఉంటూ గత ఎన్నికల్లో 2018 ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ నుండి కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఓటమిపాలయ్యారు ఓడిపోయిన ప్రజల మధ్య ఉంటూ కాంగ్రెస్ పార్టీ బలోపేతం చేస్తూ కార్యకర్తలకు నేనున్నానని భరోసానిస్తూ గ్రామ గ్రామాన తిరుగుతూ ప్రజల కష్టసుఖాలలో పాలుపంచుకుంటూ పేద ప్రజలకు ఆర్థిక సాయం అందిస్తూ కరోనా సమయంలో పేద ప్రజలకు ప్రాణవాయువు దాతగా నిలిచారు ప్రజల మధ్యనే ఉండడంతో ఈసారి జరిగే ఎన్నికల్లో కలిసి వచ్చే అవకాశాలు ఎక్కువ కనిపిస్తున్నాయి భువనగిరి నియోజకవర్గ. కాంగ్రెస్ అభ్యర్థి అనిల్ కుమార్ రెడ్డిని గెలిపించేందుకు ప్రజల నుండి మంచి స్పందన లభిస్తుంది ఏ గ్రామానికి వెళ్లిన ఏ ప్రజలను కదిలించిన చేయి గుర్తు కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తామని నిర్భయంగా చెబుతున్న పరిస్థితికాంగ్రెస్ పార్టీ శ్రేణులలో భువనగిరి ఖిల్లా పై కాంగ్రెస్ జెండా ఎగర వెయ్యాలని కలసికట్టుగా గ్రామాలలోని ఇంటింటి ప్రచారాలు ముమ్మరం చేస్తున్నారు భువనగిరి గెలుపు ఓటమి నిర్దేశించేది పోచంపల్లి ఓటర్లు బిఆర్ఎస్ పార్టీ అసంతృప్తులు నాయకత్వ లోపం గ్రూపు రాజకీయాలు టిఆర్ఎస్ పార్టీకి నష్టం కలిగించే పరిస్థితి స్పష్టంగా కనిపిస్తుంది ప్రజల్లో మార్పు కోరుకుంటున్నారు

మండల వ్యాప్తంగా 21 గ్రామపంచాయతీలో మెజార్టీ స్థానాలు అధికార పార్టీ కైవాసం చేసుకోగా రెండు కాంగ్రెస్ పార్టీ గెలుపుమున్సిపాల్ ఎన్నికల్లో ఆధిపత్యం కనిపించింది 13 వార్డులకు రెండు కాంగ్రెస్ ఒకటి బిజెపి 10 టీఆర్ఎస్ కైవాసం.

నత్తనడకన రహదారి విస్తరణ పనులు

నవతెలంగాణ-మునగాల

మునగాల నుంచి గరిడేపల్లి మండలం కీతవారిగూడెం వరకు ప్రారంభమైన రోడ్డు విస్తరణ పనులు నత్తనడకన కొనసాగుతున్నాయి.సుమారు 20కిలో మీటర్ల పొడవు గల ఈ రహదారికి మరమ్మతుల కోసం రూ.20 కోట్ల నిధులు మంజూరయ్యాయి.కాంట్రాక్టర్ కొద్దిరోజులుగా పనులు నిలిపివేయడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.ప్రస్తుతానికి గణపవరం నుంచి కీతవారిగూడెం వరకు పనులు మొదలైన్నప్పటికి అక్కడక్కడా అసంపూర్తిగా వదిలేశారు.మునగాల నుంచి గణపవరం వరకు అసలు పనులే ప్రారంభం కాలేదు.ఫలితంగా మునగాల ప్రజలకు తిప్పలు తప్పడం లేదు.ఈ రహదారి అధ్వానంగా తయారైనా పట్టించుకునే దిక్కేలేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. రహదారి పై కంకరతేలి మోకాళ్లలోతు గుంతలు ఏర్పడ్డాయి.వర్షం వస్తే రోడుపై నీరు నిలిచి నడవలేని పరిస్థితి దాపురించింది.ఎండ్ల తరబడిగా ఈ రహదారి మరమ్మతులకు నోచుకోకపోవడంతో గ్రామ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గ్రామ పంచాయతీ పాలకవర్గమూ తమకేమీ పట్టనట్లు వ్యవహరిస్తుందని ప్రజలు మండి పడుతున్నారు.ఆర్అండ్బీ రోడ్డు కావడంతో మరమ్మతులు తమ పరిధిలోకి రావని చెబుతున్నారు.జాతీయ రహదారి 65 విస్తరణ అనంతరం ఈ రహదారిపై ట్రాఫిక్ బాగా పెరిగింది.చుట్టూ మూడు మండలాల నుంచి రోజుకు వందలాది మంది మునగాలకు వస్తుంటారు.మేజర్ గ్రామ పంచాయతీలో వీధులు ఈ రకంగా దర్శనం ఇవ్వడంతో ప్రజలు చీదరించుకుంటున్నారు.బురదమయంగా వున్న ఈ రహదారి నుంచి ప్రాథమిక పాఠశాల మోడల్ స్కూల్ విద్యార్థులు అవస్థలు పడుతున్నారు.మండల పరిషత్ అధికారులు ప్రభుత్వ ఉద్యోగులు రోడ్డు వెంట కార్యాలయాలకు వెళ్ళలేని పరిస్థితి దాపురించింది.వెంటనే రోడ్డు విస్తరణ పనులు ప్రారంభించి ప్రజల ఇబ్బందులు తీర్చాలని మండల ప్రజలు కోరుతున్నారు.

బీర్ల సమక్షంలో కాంగ్రెస్‌లో చేరికలు

నవతెలంగాణ-రాజాపేట

రాజాపేట మండలం పాముకుంట, నర్సాపురం, కుర్రారం, దూది వెంకటాపురం గ్రామాల నుండి బిఆర్ఎస్ ఇతర పార్టీల నుండి ప్రతినిధులు నాయకులు కార్యకర్తలు సుమారు 300 మంది బుధవారం ఆలేరు అసెంబ్లీ అభ్యర్థి బీర్ల ఐలయ్య సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన కండువా కప్పి ఆహ్వానించారు. పాముకుంట సర్పంచి చిందం నరసమ్మ, వార్డు సభ్యులు రంగ సంధ్య, జంగ అంబేద్కర్,రంగా ఉపేందర్,వెంకటాపురం సరోజినీ, కొలిపాక బాలమణి, నాయిని ఉప్పలమ్మ, రంగ నాగమణి,వెంకటాపురం ప్రకాష్ ముఖ్య నాయకులు చిందం కనకయ్య, రంగ కనకయ్య, కొలిపాక వెంకట నర్సు, నాయిని మైసయ్య తోపాటు 80 మంది కాంగ్రెస్ పార్టీలో చేరగా నర్సాపురం నుండి పంజాల జహంగీర్, దుబ్బాసి ప్రశాంత్, ఐరేని సంతోష్,వంశీ గౌడ్,గణేష్,వై. శ్రీను,భాస్కర్ రెడ్డి,రాజు, సిద్ధి రాములు ఇస్తారి తో పాటు 100 మంది యువకులు పార్టీలో చేరారు. కుర్రారం గ్రామం నుండి పాల చైర్మన్ పెంటపర్తి రాజిరెడ్డి, మాజీ సర్పంచి బూర్గు రమేష్, రావుల చంద్రయ్య తో పాటు 86 మంది కాంగ్రెస్ పార్టీలో చేరగా, వెంకటాపురం గ్రామం నుండి క్రియాశీలక కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు బీర్ల ఐలయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో నాగిర్తి రాజిరెడ్డి, గాడి పల్లి శ్రవణ్ కుమార్ ఇతర కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

యూత్ కాంగ్రెస్ జాతీయ అధ్యక్షులు బివి శ్రీనివాస్ కు సన్మానం

నవతెలంగాణ-భువనగిరి

యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రానికి జాతీయ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బివి శ్రీనివాస్ రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు శివసేన రెడ్డిలు భువనగిరికి విచ్చేసిన సందర్భంగా కాంగ్రెస్ అధ్యక్షులు పరిగెల ప్రదీప్ అసెంబ్లీ ఉపాధ్యక్షులు కొల్లూరు రాజు ఆధ్వర్యంలో గురువారం ఘనంగా స్వాగతం పలికారు షాలువా పుష్పామాలతో సత్కరించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యూత్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపు కోసం కృషి చేయాలని కోరారు. ఉద్యోగ కల్పన చేయకుండా నిరుద్యోగుల ఆత్మహత్యలకు కారణమవుతున్న బి.ఆర్.ఎస్ ప్రభుత్వాన్ని గద్దె దించాలని యువతను కోరారు.

ఎమ్మెల్యేగా కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి గెలవాలని పూజలు

నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్



మునుగోడు బి ఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి మరొకసారి ఎమ్మెల్యేగా గెలవాలని ఎల్లంబాయి సర్పంచ్ గుర్రం కొండయ్యనేత గురువారం వినాయకుని గుడిలో 108 కొబ్బరికాయలు కొట్టి ముడుపులు కట్టారు.అనంతరం కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి దేవాలయానికి వచ్చి పూజలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా సర్పంచ్ గుర్రం కొండయ్య నేత మాట్లాడుతూ మునుగోడు నియోజవర్గం అభివృద్ధిలో దూసుకుపోతుందని తెలిపారు.మరొకసారి ఎమ్మెల్యేగా కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డిని గెలిపిస్తే రాష్ట్రంలోనే మునుగోడు నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తారని సర్పంచ్ గుర్రం కొండయ్యనేత తెలిపారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు కంకల కృష్ణ, వార్డు మెంబర్లు తాటిజానకి రాములు, దీకొండ సైదులు,కప్ప భుజంగం,మేకల గోపాలకృష్ణ, చిలువేరు శ్రీనివాస్,రాపోలు సైదుల,శివాలయ అధ్యక్షులు కర్నాటి నారాయణ,బీఆర్ఎస్ నాయకులు పన్నాల శివారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు ఆర్థిక సహాయం అందజేత

నవతెలంగాణ-ఆలేరు



ఆలేరు మండలం శ్రీనివాసపురం గ్రామంలో ఇటీవల మరణించిన ఉడుగుల.వరుణ్ తేజ్, చౌడబోయిన. పోశయ్య, చౌడబోయిన. అంజయ్య, కుటుంబ సభ్యులను పరామర్శించి వారి కుటుంబ సభ్యులకు ఒక్కొక్కరికి రూపాయలు 5000 చొప్పున మొత్తం15000 రూపాయలు ఆర్థిక సహాయం, గ్రామ సర్పంచ్ వడ్ల.నవ్య శోభన్ బాబు అందజేశారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి, సంతాపం తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చౌడబోయిన మల్లేశా కనకయ్య, ఆంజనేయులు, పరుశరాములు, ఐలయ్య, ముకుందం, నరసయ్య ,కర్ణాకర్,స్వామి, వడ్ల.మధు ,మహేందర్, రబోయిన. కనకయ్య, ఉడుగుల.శ్రీనివాస్ ,లక్ష్మి, సబిత తదితరులు పాల్గొన్నారు.

బీర్ల ఐలయ్య సతీమణి ఇంటింటా ప్రచారం

నవతెలంగాణ-రాజాపేట

రాజాపేట మండల కేంద్రంలో ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ తీసుకువచ్చిన 6 గ్యారంటీ పథకాలను వివరిస్తూ బీర్ల ఐలయ్య సతీమణి బీర్ల అనిత తో కలిసి బీర్ల శివాని బుధవారం ప్రచారం నిర్వహించారు ఇంటింటికి వెళ్లి నుదుట బొట్టుపెట్టి చెయ్యి గుర్తుకు ఓటు వేయాలని అభివృద్ధి కోసం పాటుపడాలని కోరారు ఈ కార్యక్రమంలో రాజపేట మండల మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు చెడదీపు అంబాబాయ్, వియాజలక్ష్మి, నమిలే నర్సమ్మకేదారి, ఆలేరు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కాలే సుమలత, గౌటే పద్మకనకలక్ష్మి, జనమ్మ టౌన్ అధ్యక్షులు ఐరేని నవీన్ కుమార్, పొట్టబట్టిని వెంకటేష్, బిర్రు లవణ్, కరుణాకర్, కిష్టయ్య, లక్ష్మణ్, భద్రయ్య, కాకళ్ల భరత్, ప్రభాకర్, గుర్రం రూపేష్,రేగు చందు తదితరులు పాల్గొన్నారు. రాజాపేట లో బీర్ల ఐలయ్య సతీమణి బీర్ల అనిత గడపగడప తిరుగుతూ ప్రచారం చేస్తుంటే రాజపేట గ్రామ ప్రజలు బ్రహ్మరథం పట్టారు. సంతోషం వ్యక్తం చేశారు.

బీఆర్ఎస్ లో చేరిన కాంగ్రెస్ మండల మాజీఅధ్యక్షుడు

నవతెలంగాణ-రాజాపేట

రాజపేట నుండి కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు మంచాల వీరేశం కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి గొంగిడి సునీత మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో గురువారం బీఆర్ఎస్‌లో చేరారు. కేసీఆర్ ప్రవేశపెట్టిన పథకాలను చూసి ఆకర్షితుడై రాజీనామా చేశానని కాంగ్రెస్ పార్టీలో సీనియర్లకు విలువ లేదని కాంగ్రెస్ పార్టీ అంటే కొందరికి ఇంటి పార్టీగా మారిందన్నారు. గొంగిడి సునీత మహేందర్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు, బీసీసెల్ అధ్యక్షులు బెడిదే వీరేశం మాడిశెట్టి సత్యనారాయణ ఆధ్వర్యంలో పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో సట్టు తిరుమలేష్, గుర్రం బాబు, ఎర్రగోకుల జశ్వంత్, సందుల వెంకటేశం, సందుల భాస్కర్ గౌడ్, గుర్రం నర్సింలు, బిల్ల కుదురు రాజు, ఎర్ర గోకుల రాజు, గజ్జల రాజు, కారే నవీన్, రాగిరి బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

అయ్యప్ప స్వామి దేవాలయంలో మండల పూజలు

నవతెలంగాణ-భువనగిరి

పట్టణంలో ని భువనగిరి పెద్ద చెరువు పక్కన ఉన్న భువనగిరి శ్రీ హరిహరపుత్ర అయ్యప్ప స్వామి దేవాలయంలో ఈనెల 16 నుండి జరగబోయే మండల పూజలలో భాగంగా గురువారం స్వామివారి మూలా నక్షత్రము పురస్కరించుకొని ఆలయం మాజీ చైర్మన్ అయితే రాములు ఆధ్వర్యంలో శ్రీ సుదర్శన హెూమగున్న నిర్మాణాన్ని శాస్త్రోక్తంగ ప్రారంభించారు . ఈ కార్యక్రమంలో అధ్యక్షులు నూనె వెంకటేశం ,మంచాల ప్రభాకర్ , రాములు , అడ్వకేట్ విజయభాస్కర్ రెడ్డి స్వామి , తన్నీరు శ్రీనివాస్, గౌలికర్ ఎంకోజి ఆలయ పురోహితులు నరేంద్ర శర్మ పాల్గొన్నారు.

పిల్లి వర్సెస్ కంచర్ల

- ఇరు వర్గాల ఘర్షణ
- పోలీసుల జోక్యంతో సర్దుబాటు

నవతెలంగాణ -నల్గొండ కలెక్టరేట్

బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కంచర్ల భూపాల్ రెడ్డి, ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పిల్లి రామరాజు యాదవ్ ల మధ్య కొంతకాలంగా రాజకీయంగా వార్ నడుస్తూనే ఉంది. అయితే ఇదే విషయం గురువారం మరోసారి బహిర్గతమైంది. బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా కంచర్ల భూపాల్ రెడ్డి ఆర్డీవో కార్యాలయంలో నామినేషన్ వేసి కార్యకర్తలతో తిరిగి ఎన్జీ కాలేజీ వైపు వెళుతూ ఉండగా అదే దారిలో ఎన్జీ కాలేజీ నుండి ఆర్డీవో కార్యాలయం వైపు పిల్లి రామరాజు యాదవ్ ప్రచార వాహనం వస్తుంది. ఈ క్రమంలో పిల్లి రామరాజు యాదవ్ ప్రచార వాహనాన్ని కంచర్ల వర్గీయులు అడ్డుకొని మైక్ ఆఫ్ చేయాలని డ్రైవర్ తో వాగ్వాదానికి దిగారు. దీంతో ఇరు వర్గాల మధ్య స్వల్ప ఘర్షణ జరిగింది. అక్కడే ఉన్న పోలీసులు వాహనం దగ్గరికి వెళ్లి ఇరు వర్గాలను అక్కడి నుండి పంపించి వేశారు. దీంతో సమస్య సద్దుమణిగింది. అయితే తమ డ్రైవర్ ని కొట్టారని ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ వర్గీయులు ఆరోపిస్తున్నారు.

పోస్టర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-మర్రిగూడ

మహనీయుల పొలిటికల్ ఫ్రంట్ ఆధ్వర్యంలో గురువారం మర్రిగూడ మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద మాల మహానాడు మండల అధ్యక్షులు నాగిల్ల మారయ్య ఆధ్వర్యంలో"ఓటు మనదే సీటు మనదే కలిసి ఉంటే రాజ్యాధికారం మనదే" అనే నినాదంతో ఈనెల 14న చండూరులో జరగబోయే సమావేశానికి సంబంధించిన వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పొలిటికల్ ఫ్రంట్ చైర్మన్ మల్గా యాదయ్య, మహనీయుల పొలిటికల్ ఫ్రంట్ ఇంచార్జ్ ఎమ్మెస్ ఎఫ్ జాతీయ నాయకులు జిల్లా వెంకటేష్ మాదిగ హాజరై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మహనీయుల పొలిటికల్ ఫ్రెండ్ నియోజకవర్గ అధ్యక్షులు నారపాక అంజి,ప్రధాన కార్యదర్శి నెల్లికంటి రాఘవేంద్ర యాదవ్,సురేష్, రాములు, నరసింహ, శ్రీకాంత్ పాల్గొన్నారు.

చంద్ర పుల్లారెడ్డి ఆశయాల కోసం పోరాడుదాం

నవతెలంగాణ-నకిరేకల్

చంద్ర పుల్లారెడ్డి ఆశయ సాధనకు పోరాడాలని న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు అంబటి చిరంజీవి కోరారు. గురువారం స్థానిక యానాల మల్లారెడ్డి స్మారక భవనంలో చంద్రపుల్లారెడ్డి 39వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి మాట్లాడారు. పేదల బతుకులు మారాలని తన జీవితాన్ని ప్రజలకు అంకితం చేసి అడవి బాట పట్టిన నాయకుడు చంద్ర పుల్లారెడ్డి అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో న్యూ డెమోక్రసీ నాయకులు పసుపులేటి సోమయ్య, పుట్ట సత్తయ్య, మామిడోసు వెంకన్న, చెరుకు సైదులు, కళమ్మ పాల్గొన్నారు.

మండల సర్వసభ్య సమావేశం వాయిదా

నవతెలంగాణ-మర్రిగూడ

మండల సర్వసభ్య సమావేశాన్ని గురువారం స్థానిక మండల కేంద్రంలోని సమావేశ మందిరంలో ఎంపీపీ మెండు మోహన్ రెడ్డి అధ్యక్షతన ఉదయం 11 గంటలకు నిర్వహించగా పూర్తి స్థాయిలో కోరం లేనందున సమావేశాన్ని మధ్యాహ్నం ఒంటిగంటకు వాయిదా వేయడం జరిగింది.వాయిదా అనంతరం సమావేశాన్ని తిరిగి నిర్వహించగా మళ్లీ పూర్తిస్థాయిలో కోరం లేనందున గురువారం జరగాల్సిన సమావేశాన్ని వాయిదా వేసి నేడు ఉదయం 11 గంటలకు స్థానిక ఎంపీడీవో కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఎంపీపీ మెండు మోహన్ రెడ్డి అధ్యక్షతన సమావేశాన్ని నిర్వహిస్తున్నట్టు ఎంపీడీవో జే. వెంకటేశ్వరరావు గురువారం ఒక ప్రకటనలో తెలియజేశారు.మండల ప్రజా ప్రతినిధులు,వివిధ శాఖల అధికారులు సకాలంలో హాజరు కావలసిందిగా కోరారు.

వీరేశం గెలుపును కాంక్షిస్తూ బొడ్రాయి వద్ద పూజలు

నవతెలంగాణ-చిట్యాల

కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి వేముల వీరేశం గెలుపును కాంక్షిస్తూ మండల పరిధిలోని తాళ్ల వెల్లంల గ్రామంలో బొడ్రాయి వద్ద ఆ గ్రామ సర్పంచ్ జనగాం రవీందర్ గౌడ్ గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా నామినేషన్ వేస్తున్న వేముల వీరేశం భారీ మెజార్టీతో గెలుపొందాలని వేడుకుంటూ 101 కొబ్బరికాయలను కొట్టారు. అనంతరం సర్పంచు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు చికిలమెట్ల సైదులు, నాయకులు, బైక్ ర్యాలీగా నకిరేకల్ లో జరిగే నామినేషన్ కార్యక్రమానికి బయలుదేరి వెళ్లారు.

దేవరకొండలో 9 నామినేషన్లు

నవతెలంగాణ-దేవరకొండ

దేవరకొండ అసెంబ్లీ నియోజకవర్గం నుండి తెలంగాణ రాష్ట్ర శాసనసభ ఎన్నికల సందర్భంగా గురువారం 9 నామినేషన్లు స్వీకరించినట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి బి.శ్రీరాములు తెలిపారు. రవీంద్ర కుమార్ రామవత్ భారత రాష్ట్ర సమితి (02) , రవి నాయక్ గుగులోతు (01), రామవత్ గోపాల్ కృష్ణ స్వతంత్ర అభ్యర్థి (01), కొర్ర లక్పతి సోషలిస్ట్ పార్టీ (ఇండియా) (01), కేతావత్ లాలు భారతీయ జనతా పార్టీ (02) , మూడవత్ సీతారాం నవరంగ్ కాంగ్రెస్ పార్టీ (01), కేతావత్ బాబు రామ్ విద్యార్థుల రాజకీయ పార్టీ (01) నామినేషన్లు వేశారు. గురువారానికి నియోజకవర్గానికి 19 నామినేషన్లు దాఖలైనట్టు తెలిపారు.

నామినేషన్‌కు భారీగా తరలిన బీఆర్ఎస్ శ్రేణులు

నవతెలంగాణ-మర్రిగూడ

మునుగోడు బీఆర్ఎస్ అభ్యర్థిగా కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి గురువారం చండూరులో నామినేషన్ వేస్తున్న సందర్భంగా ఈ కార్యక్రమానికి మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన బిఆర్ఎస్ శ్రేణులు బైక్ ర్యాలీ తో అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పెన్షనర్లకు 1వ తేదీన వేతనాలు ఇవ్వాలి

నవతెలంగాణ-దేవరకొండ

ప్రభుత్వ పెన్షనర్లకు 1వ తేదీన వేతనాలు ఇవ్వాలంటూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం దేవరకొండ అధ్యక్షులు తాడిశెట్టి నరసింహ స్థానిక ఎమ్మెల్యే రామావత్ రవీంద్ర కుమార్‌ను కోరారు. గురువారం స్థానిక పెన్షనర్ భవనంలో ఎన్నికల ప్రచార సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో వారు కోరారు. ఈ సందర్భంగా సంగం అధ్యక్ష, కార్యదర్శులు తాడిశెట్టి నరసింహ, అంకం చంద్రమౌళి మాట్లాడారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి కంచర్ల నారాయణ రెడ్డి, సహ అధ్యక్షులు గంగిడి దామోదర్ రెడ్డి, ఉపాధ్యక్షులు ఆకులపల్లి ఐజాక్, కార్యనిర్వాహక కార్యదర్శి మహమ్మద్ యూసుఫ్ షరీఫ్, పడమటి శాంతకుమారి, ప్రచార కార్యదర్శి పగిడిమర్రి సత్యమూర్తి, సుభాసిని, ముసిని వీరయ్య, గుమ్మడివెల్లి కోటయ్య, అస్సం పాండరయ్య, కార్యవర్గం సభ్యులు పాల్గొన్నారు.

చిరుమర్తి నామినేషన్‌కు తరలిన బీఆర్ఎస్ శ్రేణులు

నవతెలంగాణ-చిట్యాలటౌన్

నకిరేకల్ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ నకిరేకల్ ఎమ్మెల్యే అభ్యర్థి చిరుమర్తి లింగయ్య విజయాన్ని కాంక్షిస్తూ నామినేషన్ కార్యక్రమానికి చిట్యాల పట్టణం నుండి కౌన్సిలర్ బెల్లి సత్తయ్య ఆధ్వర్యంలో భారీగా తరలి వెళ్లారు. వెళ్లిన వారిలో ఎలక్ట్రిసిటీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు ఖమ్మంపాటి నరసింహ, లారీ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు జగిని బిక్షం రెడ్డి, రవికుమార్, అశోక్, మారగోని రమేష్ ఉన్నారు.

ఏమండోయ్ ఏ పార్టీలో చేరుతున్నారు.. !

- ఆలికి సైతం అర్థం కాని నేతలు
- ఆందోళనలో సాధారణ కార్యకర్త
- సర్వేలన్నీ తారుమారు
- అసంతృప్తులతో అభ్యర్థులకు బేజారు

నవతెలంగాణ-మర్రిగూడ



మునుగోడు రాజకీయాలు రోజురోజుకు ఆసక్తిని రేపుతున్నాయి. ఎవరు ఎప్పుడు ఏ పార్టీలో చేరుతారో అన్న ఆలోచనలో అభ్యర్థులు తలలు పట్టుకుంటున్నారు. కొన్ని మండలాలలో పదుల సంఖ్యలో కుటుంబాలు ఒక పార్టీని విడి మరో పార్టీలో చేరుతున్నారు. బడా నేతలే పార్టీలు మారుతుంటే తాము ఎంత అని సాధారణ కార్యకర్తల సైతం పూటకో కండువా కప్పుకుంటున్నారు. ఎన్నికల సమయం దగ్గర పడుతున్న తరుణంలో ఏ పార్టీ బలం ఎంత అని తేల్చుకోలేని స్థితిలో మునుగోడు ప్రస్తుత రాజకీయ వాతావరణం కనబడుతున్నది.

ఆలికి సైతం అర్థం కాని నేతలు..

ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో అదును చూసి కొందరు బడా నేతలు తమ స్వలాభం కోసం పార్టీలు మారడమే లక్ష్యంగా పెట్టుకున్నారు. డీల్ కుదిరింది సరే సరే లేదంటే మరో పార్టీకి జంపు. ఎప్పుడు ఏ పార్టీలో చేరుతారో తమ ఇల్లాలుకు సైతం అర్థం కాని పరిస్థితి మునుగోడు నేతలలో కనబడుతుంది. ఎవరైనా అడిగితే పెద్ద పెద్ద ఎంపీలు ఎమ్మెల్యేలే పార్టీలు మారుతుంటే తాము ఒక లెక్కనా అని సాకులు చెప్పుతూ దాటేస్తున్నారు.

ఆందోళనలో సాధారణ కార్యకర్తలు..

బడా నేతలు రోజుకో పార్టీ మారుతుంటే ఆ నేతను నమ్ముకుని ఉన్న గ్రామాలలోని చిన్న చిన్న కార్యకర్తలు తాము ఎక్కడి వెళ్లాలో తెలియకా అయోమయంలో పడుతున్నారు. ఇష్టం ఉన్నా లేకున్నా గుంపులో గోవిందా అన్నట్టు బడా నేతల బాటలో సాధన కార్యకర్త కూడా పార్టీలు మారుతు పూటకో కండువా కప్పుకుంటున్నారు. ఒక్కొక్క ఇంట్లో మూడు నాలుగు పార్టీల కండువాళ్ళు ఉన్నాయనడంలో అతిశయోక్తి లేదు.

ఎన్నికల సర్వేలన్నీ తారుమారు..

ఎన్నికల్లో ఏ పార్టీకి ప్రజలు అధిక ప్రాధాన్యత ఇస్తున్నారనే అనే అంశంపై ఒక నిర్దిష్టమైన పట్టు సాధించడానికి చేపట్టే సర్వే రిపోర్ట్ లో సైతం తారుమారయ్యే పరిస్థితి నెలకొన్నది. రోజురోజుకు గ్రామాలలో పదుల సంఖ్యలో కుటుంబాలు పార్టీలు మారుతుంటే సర్వే రిపోర్ట్ లు కూడా ఏం తేల్చలేని పరిస్థితి ఉన్నది. ఒకప్పుడు సర్వేల ఆధారంగా పార్టీల బలబలగాలను గుర్తించిన కొన్ని టీవీ ఛానల్ ల్లు సైతం చేతులెత్తేస్తున్నాయి.ఎన్నికల ఫలితాలు వెలుబడితే తప్ప ఎవరు గెలుస్తారోనని కచ్చితంగా చెప్పలేని సందిగ్ధత ప్రస్తుతం నెలకొన్నది.

అసంతృప్తులతో అభ్యర్థులకు బేజారు..

పార్టీలు బీ-ఫామ్ ఇచ్చినా కూడా తమ సొంత పార్టీ నేతలు సైతం ఏ క్షణంలో పార్టీ మారతారో అన్న భయం అభ్యర్థులలో నెలకొన్నది. పాత వాళ్లను, పార్టీ అసంతృప్తవాదులను బుజ్జగిస్తూ కాపాడుకుంటూ కొత్త వాళ్లను చేర్చుకుంటూ ఇద్దరి మధ్యన సమన్వయాన్ని ఏర్పరచడం పట్ల కూడా అభ్యర్థులకు తిప్పలు తప్పడం లేదు. ఏదేమైనా ప్రస్తుత రాజకీయాలు చూస్తే అభ్యర్థులకు కత్తిమీద సాములా మారింది.

నల్లగొండ గడ్డపై ఆత్మగౌరవ పతాక ఎగురవేస్తా



ఏఐఎఫ్‌బీ అభ్యర్థి పిల్లి రామరాజు యాదవ్

నవతెలంగాణ-నల్గొండకలెక్టరేట్

నల్లగొండ నియోజకవర్గంలో ఏడు దశాబ్దాలుగా ఆధిపత్య వర్గాలే ఏలుతున్నాయని, ఈ దాఫా ఎన్నికల్లో సబ్బండ వర్గాల ఆత్మ గౌరవ పతాక ప్రజలు ఎగురవేస్తారని ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ నల్లగొండ నియోజకవర్గ అసెంబ్లీ అభ్యర్థి పిల్లి రామరాజు యాదవ్ ధీమా వ్యక్తం చేశారు. గురువారం నల్లగొండ పట్టణంలోని అక్కలాయిగూడెం నుండి నామినేషన్ వేయడానికి పెద్ద ఎత్తున ర్యాలీగా బయలుదేరి భాస్కర్ టాకీస్ వద్దగల అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి, అమరవీరుల స్తూపం వద్ద నివాళులు అర్పించి గడియారం చౌరస్తాలో నామినేషన్‌కు మద్దతుగా వచ్చిన అశేష ప్రజానికాన్ని ఉద్దేశించి ప్రసంగించారు. అనంతరం ఎన్నికల రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో నామినేషన్ దాఖలు చేశారు. ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి నల్లగొండ పట్టణంలోని హైదరాబాదు రోడ్డు ఒకటి వేయించి ఇదే అభివృద్ధని నాటకం ఆడుతున్నాడని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం జిల్లా అధ్యక్షులు దుడుకు లక్ష్మీనారాయణ, జిల్లా జేఏసీ చైర్మన్ పందుల సైదులు, ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ జిల్లా ప్రధాన కార్యదర్శి పరంగి రాము, మైనార్టీ నాయకులు శమీరుద్దీన్ యూసుఫ్, నిరుద్యోగ జేఏసీ జిల్లా చైర్మన్ పాల్వాయి రవి, కూతురు జానారెడ్డి, సుధాకర్ రెడ్డి పాల్గొన్నారు.



కాంగ్రెస్‌తోనే క్రైస్తవులకు న్యాయం

- జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రేఖల భద్రాద్రి

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే క్రైస్తవులకు న్యాయం జరుగుతుందని జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్, ఆల్ ఇండియా క్రిస్టియన్ ఫెడరేషన్ జిల్లా కన్వీనర్ రేఖల భద్రాద్రి అన్నారు. గురువారం నల్గొండ పట్టణం మిర్యాలగూడ రోడ్‌లో గల హౌస్ ఆఫ్ ప్రేయర్ చర్చి రోడ్ లో నల్లగొండ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిని గెలిపించాలని కోరుతూ గురువారం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా అక్కడ ఉన్న క్రిస్టియన్ సంఘ సేవకులకు కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీ స్కీం కరపత్రాలను పంపిణీ చేసి మాట్లాడారు. ఇప్పటికే అనేక క్రైస్తవుల సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లడంతో పరిష్కరిస్తారని హామీ ఇవ్వడం జరిగిందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఎస్సై ఎం.డేవిడ్, పాస్టర్లు జాన్, ప్రవీణ్, శ్రీహరి, మధుసూదన్, మేషక్, వర కుమార్, రంజిత్, జయరాజ్ ,శంకర్, మధు, ప్రభు వర్ధన్, ఎజ్రా, గణేష్, రమేష్ పాల్గొన్నారు.

ఘనంగా జెడ్పీ సీఈఓ పుట్టినరోజు వేడుకలు

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

జడ్పీ సీఈవో ప్రేమ్ కరణ్ రెడ్డి పుట్టినరోజు వేడుకలను గురువారం జడ్పీ కార్యాలయంలో జడ్పీ చైర్మన్ బండ నరేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. జెడ్పి కార్యాలయ సిబ్బంది కేక్ కట్ చేసి సీఈవోకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప ముఖ్య కారణ్యావాహణాధికారి శ్రీనివాస్ రెడ్డి, కే. తిరుపతయ్య, పి ఆర్ పర్యవేక్షణ ఇంజనీర్ యం. భూమయ్య, యం డి ముజుబుద్దీన్, నాగయ్య, సత్యనారాయణ రెడ్డి, పంచాయతీ రాజ్ మినిస్టీరియల్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు కొప్పు రాంబాబు పాల్గొన్నారు.

కరాటేతో విద్యార్థినులకు ఆత్మరక్షణ

నవతెలంగాణ-పెద్దవూర

నేటి సమాజంలో బాలికలు, మహిళల ఆత్మ రక్షణకు కరాటే ఒక ఆయుధం అని పెద్దవూర జెడ్‌పీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయులు తరి రాము అన్నారు. గురువారం మండల కేంద్రంలోని జెడ్‌పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాలలో బాలికలకు కరాటే నేర్పిస్తున్న సందర్భంగా ఆయన మాట్లాడారు. కృషి, పట్టుదల ఉంటే ఏదైనా సాధించవచ్చు అని నేటి సమాజంలో మహిళలపై జరుగుతున్న దాడులకు చెక్ పెట్టాలంటే ఆడపిల్లలకు కరాటే ఎంతో దోహదపడుతుందన్నారు. ముఖ్యంగా బాలికలకు ఈ కారాటే శిక్షణ ఆత్మ రక్షణకు ఉపయోగపడుతుందని తెలిపారు.

'కాంగ్రెస్ గెలుపును ఎవరూ ఆపలేరు'

నవతెలంగాణ-చింతపల్లి

కాంగ్రెస్ గెలుపును ఎవరూ ఆపలేరని సర్పంచ్ రాటకొండ రుద్రమదేవి నరేంద్ర ప్రసాద్, మాజీ ఎంపీటీసీ ఉప్పు శ్రీశైలం, మాజీ జెడ్పిటిసి హరి నాయక్ అన్నారు. గురువారం చింతపల్లి మండలంలోని కుర్మేడు గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జంగయ్య, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు బుర్రి కృష్ణయ్య, కురుమేటి మహేష్, ఏకల జంగయ్య, చిలువేరు జంగయ్య, రాములు, బుర్రి వెంకటయ్య, బుర్రి యాదయ్య యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కురుమేటి అభిలాష్, ఉపాధ్యక్షుడు గజ్జ అనిల్ గౌడ్, వార్డు సభ్యులు మైనారిటీ సెల్ అధ్యక్షుడు వీణ ఇబ్రహీం పాల్గొన్నారు.